అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్ హనుమకొండ జయశంకర్ భూపాలపల్లి జనగామ, హబూబాబాద్ ములుగు
1
ఆదివారం 15 జనవరి 2023

దేశ రాజకీయ మార్పుకు నాంది కావాలి

రాష్ట్ర మంత్రులు హరీష్‌రావు, ఎర్రబెల్లి, సత్యవతిరాథోడ్



నవతెలంగాణ-తొర్రూరు

భారతదేశ రాజకీయాల మార్పులకు ఈనెల 18న ఖమ్మంలో జరిగే తొలి బీఆర్ఎస్ ఆవిర్భావ సభ నాంది కావాలని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు పేర్కొన్నారు. శనివారం డివిజన్ కేంద్రంలోని మంత్రి ఎర్రబెల్లి క్యాంపు కార్యాలయంలో ఖమ్మం బీఆర్ఎస్ ఆవిర్భావ సభకు సంబంధించిన సన్నాహక సమావేశంలో మంత్రి హరీష్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ లతో కలిసి మంత్రి హరీశ్‌రావు మాట్లాడారు.ఉద్యమ పార్టీ నేడు జాతీయపార్టీగా రూపాంతరం చెందిందని తెలిపారు. నేడు తెలంగాణ ఆచరించింది.. రేపు దేశమంతా అనుసరిస్తోందన్నారు. మన మిషన్ భగీరథను కేంద్రం దేశమంతా విస్తరిస్తోందని తెలిపారు. మిషన్ కాకతీయను అమృత్ సరోవర్ పేరుతో అమలు చేస్తుందని చెప్పారు. రైతుబంధును కేంద్రం పీఎం కిసాన్ పేరుతో అమలు చేస్తుందని గుర్తు చేశారు. మతతత్వ పార్టీలకు ప్రజలు బుద్ధి చెప్పాలని సూచించారు.మతతత్వ పార్టీలకు ఎవరైనా ఓటు వేస్తారా అని ప్రశ్నించారు.బీజేపీని సాగనంపితేనే ప్రభుత్వరంగసంస్థలకు మనుగడ ఉంటుందని స్పష్టం చేశారు. దేశంలో 18లక్షల పోస్టులు ఖాళీలుంటే ఒక్క ఉద్యోగాన్ని కూడా భర్తీ చేయడం లేదన్నారు. దేశ ప్రజలు కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని తెలిపారు. కేంద్ర విధానాలను కేసీఆర్ వ్యతిరేకిస్తున్నాడనే అక్కసుతో రాష్ట్రానికి రావాల్సిన 30వేల కోట్లు కేంద్రం అడ్డుకుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ వైఖరితోనే రాష్ట్ర సర్పంచులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.రైతుబంధు కింద రూపాయలు 65 వేల కోట్లు అందించి రైతును ఆదుకున్న ప్రభుత్వం ఒక్క తెలంగాణనే అని అన్నారు. దేశవ్యాప్తంగా ఈ పథకాన్ని అమలు చేసేందుకే కేసీఆర్ జాతీయ రాజకీయాల్లోకి వస్తున్నాడన్నారు. కెసిఆర్ నాయకత్వంలో రైతులు సంతోషంగా ఉన్నారని,రెండు పంటలు పండించుకుని ఆనందంగా జీవిస్తున్నారని తెలిపారు. ఈనెల 18న ఖమ్మంలో జరిగే బారాస ఆవిర్భావ సభకు పెద్ద ఎత్తున జనాన్ని తరలించేలా నాయకులు చొరవ చూపాలన్నారు.

తొర్రూరు ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేస్తున్నట్లు తెలిపారు.భూపాలపల్లి,జనగామ జిల్లాల్లోనూ మెడికల్ కళాశాలలు ఏర్పాటు చేస్తామని, మహబూబాబాద్‌లో నర్సింగ్, పారామెడికల్ బీఎస్సీ కళాశాల ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. రాష్ట్ర మంత్రులు దయాకర్ రావు, సత్యవతి రాథోడ్ లు మాట్లాడుతూ ఖమ్మం బీఆర్ఎస్ ఆవిర్భావ సభకు మహబూబాబాద్ జిల్లా నుంచి లక్ష మందిని తరలించాలని తెలిపారు. తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశంలోని ఏ రాష్ట్రంలో అమలు కావడం లేదని తెలంగాణ ప్రభుత్వ పథకాల మోడల్ దేశానికి తెలియజేయడం కోసమే బీఆర్ఎస్ ఆవిర్భావ సభ నిర్వహిస్తున్నామని తెలిపారు. బీఆర్ఎస్ ఆవిర్భావం తర్వాత జరగనున్న సభకు నాలుగు జిల్లాల నుంచి 5 లక్షల మంది రానున్నారని తెలిపారు. మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులు,మాజీ ముఖ్యమంత్రులు, వామపక్షాలు, ప్రధాన పార్టీల జాతీయ ముఖ్య నాయకులు పాల్గొంటున్న ఈ సభకు జాతీయస్థాయి ప్రాధాన్యం ఉందని స్పష్టం చేశారు. జిల్లాపేరు నిలిపేలా జనసమీకరణ చేయాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. సమావేశం లో ఎంపీ రవిచంద్ర,డోర్నకల్,సత్తుపల్లి ఎమ్మెల్యేలు డిఎస్.రెడ్యా నాయక్, సండ్ర వెంకట వీరయ్య,బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల నరేష్ రెడ్డి,వరంగల్ మేయర్ గుండు సుధారాణి,మాజీ జెడ్పి చైర్మన్ సాంబారి సమ్మరావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ గుడిపూడి నవీన్,ఎంపీపీలు తూర్పాటి చిన్నఅంజయ్య, అనిమిరెడ్డి,జెడ్పిటిసిలు వంశీధర్ రెడ్డి,రంగు కుమార్, ఆయా మండలాల అధ్యక్షులు సీతారాములు,ఈదురు ఐలయ్య, నరసింహ్మా నాయక్,పట్టణ అధ్యక్షుడు బిందు శ్రీనివాస్,మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య, రాష్ట్ర ఈజీఎస్ డైరెక్టర్ వెంకటనారాయణగౌడ్,రైతుబంధు సమితి జిల్లా సభ్యుడు కిషోర్ రెడ్డి, రైతుబంధు సమితి కోఆర్డినేటర్ దేవేందర్‌రెడ్డి,వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి,వైస్ ఎంపీపీ శ్యాం సుందర్ రెడ్డి, నాయకులు రామచంద్ర శర్మ,రాజేష్ నాయక్,ప్రమోద్, కాలు నాయ క్, తదితరులు పాల్గొన్నారు.

భూములు దక్కే వరకు పోరాటం



నవతెలంగాణ-మట్టెవాడ

ప్రభుత్వ భూములు పేదలకు దక్కేవరకూ భూ పోరాటం ఆపేదిలేదని, ఇండ్ల స్థలాలు పేదలకు అం దేవరకూ పోరాడుతా మని సీపీఐ వరంగల్ జిల్లా స హాయ కార్యదర్శి షేక్ బా షుమియా అన్నారు. వరం గల్ మండలం గొర్రెకుంట శివారు సర్వే నం:573లో గల ప్రభుత్వ భూమిలో పే దలు వేసుకున్న భూ పోరా ట కేంద్రాన్ని సీపీఐ నాయ కులతో కలిసిశనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ భూకబ్జాదారులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు ప్రభుత్వ భూములను ఆక్రమించి రియల్ ఎస్టేట్ వ్యా పారం చేసుకున్నా, వారిపైన చర్యలు తీసుకోకుండా 60 గజాల నివాస స్థలం పోరాడుతున్న పేదలపై అ ధికారులు ప్రతాపం చూపిస్తున్నారని అన్నారు. పేద లకు ఇండ్ల స్థలాలు ఇస్తామని చెప్పిన హామీని నెరవే ర్చక పోవడంతో పాటు ప్రభుత్వ భూములు అన్యా క్రాంతం అవుతున్నందునే పేదలు తమకు ఇండ్ల స్థ లాల కోసం సిపిఐ ఆధ్వర్యంలో భూ పోరాటాలు నిర్వ హిస్తున్నారన్నారు. ప్రభుత్వం జీవో నెం.58 ప్రకారం పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ వరంగల్ మండల కార్యదర్శి బుస్స రవీందర్ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు లక్ష్మణ్, గుండె బద్రి , మష్క సుధీర్ , అశోక్, దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

గోదావరి జలాలతో సాగు నీటి వనరుల అభివృద్ధి : పెద్ది



నవతెలంగాణ-నర్సంపేట

గోదావరి జలాలతో నియోజకవర్గంలో సాగు నీటి వనరులను అభివృద్ధి చేశామని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణంలో శాంతి సేన రైతు సంఘం ఆధ్వర్యంలో పుశువుల అందాల పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో పాడిపశువులు, పెంపుడు జంతువులు వివిధ రకాలైన జంతువులను ప్రదర్శించారు. ఉత్తమ పశువులపై రైతులకు బహుమతు లను అందజేశా రు. ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాడిపశువులు వ్యవసాయానికి ఆయువు పట్టులాంటివన్నారు. పాడిగేదెలను పంపిణీ చేసి పశుసంపదను పెంపొందించామని గుర్తుచేశారు. పాకాల, రంగయ చెరువు, మాధన్నపేట చెరువులకు గోదావరి జలాలను తీసుకొచ్చి నింపామన్నారు. ఫలితంగా పంటోత్పత్తులు పెరిగి రైతులు ఆర్థిక పురోభివృద్ధిచెందారని తెలిపారు.ఎఫ్‌పీవో రైతు సంఘాలను ఏర్పాటు చేశామన్నారు.

విత్తనఉత్పత్తి యాంత్రాలను అందజేశమన్నారు. రైతులే ఎఫ్‌పీవో సంఘాల ద్వారా పంటోత్ప త్తులు కొనుగోలు చేసి మరింతగా లాభాలు చేకూరే లా తోడ్పాడ్డామన్నారు. ప్రతిమండలంలో గోదాము లను నిర్మాణం చేసి దిగుబడులు నిల్వ చేసుకొనే అవకాశం కల్పించామన్నారు. సబ్సిడీ విద్యుత్ పంప్‌సెట్‌లు, ట్రాక్టర్‌లు అందశామని తెలిపారు. రైతును కేంద్ర బిందువుగా చేసి వ్యవసాయాన్ని పురోభివృద్ధి దిశలో తీసుకెళుతున్నఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. రైతులు ఐక్యతో ఉంటే ఈ అవకాశాలన్ని మరింతగా అందిపుచ్చుకోవచ్చని సూచించారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజనీకిషన్, మాజీ సర్పంచ్ నల్లా మనోహర్‌రెడ్డి, శాంతిసేన సంఘం అధ్యక్షులు చిలువేరు కుమారస్వామి, ఎర్ర జగన్మోహన్‌రెడ్డి, నాయకులు, కార్యకర్త లు తదితర రైతులు పాల్గొన్నారు.

ఐలోని మల్లన్నా.. శరణు శరణు





నవతెలంగాణ-వరంగల్ డెస్క్ / ఐనవోలు

శివసత్తుల పూనకాలు.. ఢమరుకనాదాలు, గజ్జెల్లా లాగులు.. వీరకోల చప్పుళ్లు, మంగళవాయిద్యాలు, భక్తుల భక్తి పారవశ్యం వంటి ఆధ్యాత్మిక దృశ్యాలతో ఐనవోలు శ్రీమల్లికార్జున క్షేత్రం పులకరించింది. అశేష భక్తజనుల రాకతో పోటెత్తింది. జానపదుల జాతరగా, భక్తుల కొంగుబంగారంగా ప్రసిద్ధి చెందిన ఐనవోలు శ్రీమల్లికార్జునస్వామి జాతర మహోత్సవాలు అతి వైభవంగా సాగుతున్నాయి. ఐలోని మల్లన్న దండాలో..మమ్మేలు మాతండ్రి దండాలో.. నాతల్లి కేతవ్వ దండాలో.. మము సల్లంగ చూడండి దండాలో..అంటూ భక్తులు దేవేరులను కొలుస్తూ భక్తి పారవశ్యంతో ఓలలాడారు.

వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఐనవోలులోని శ్రీమల్లికార్జున స్వామి జాతర మహోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. ఈనెల 13వ తేదీన ఆరంభమైన స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా భోగి పండుగ శనివారం భక్తులు పోటెత్తారు. పలువురు ప్రముఖులు స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించారు. కోరిన కోరికలు తీర్చే ఐలోని మల్లన్నను దర్శించుకునేందుకు ఉమ్మడి జిల్లా నుంచే కాకుండా వివిధ సుదూర ప్రాంతాల నుంచి భక్తులు విశేష సంఖ్యలో తరలి వచ్చారు. స్వామి వారి దర్శనార్థం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన క్యూలైన్లలో భక్తులు కిక్కిరిసిపోయారు. భక్తి పారవశ్యంతో స్వామి వారిని దర్శించుకుని, మొక్కులు చెల్లించుకుని తరించారు. ఐలోని మల్లన్నా.. పిల్లా పాపలతో మము సల్లంగా చూడు స్వామి... అంటూ వేడుకున్నారు. మల్లన్న స్వామి నామస్మరణతో ఐనవోలు క్షేత్రం మారుమోగుతోంది.

వెలుగులతో కాంతిలీనుతున్న ఆలయం..

జాతర మహోత్సవాల సందర్భంగా స్వామి వారి ఆలయం విద్యుద్దీపాలంకరణలు, వెలుగు జిలుగులతో కాంతిలీనుతూ గోచరించింది. శోభాయమానం గా అలంకరించారు. శివసత్తులు కాళ్లకు గజ్జెలు కట్టి, నుదుట పసుపు కుంకుమ ధరించి, ఒక చేతిలో ఢమరుకం, మరో చేతిలో వీరకోల పట్టి లయబద్ధంగా నృత్యాలు చేస్తూ ..ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు.

వైభవంగా సాగుతున్న మహోత్సవాలు

ఐనవోలు మల్లన్న జాతర మహోత్సవాలు ఆద్యంతం వైభవంగా కొనసాగుతున్నాయి. మంగళవాయిద్యాల నడుమ మహిళలు బోనాలు ఎత్తుకుని భక్తి పారవశ్య పూనకాలతో నత్యాలు చేస్తూ సందడి చేశారు. ఆలయ ప్రాంగణంలో బోనాలు వండి రేణుక ఎల్లమ్మకు నైవేద్యం సమర్పించారు. సంతానం కోసం స్నానం చేసి తడి దుస్తులతో స్వామి వారి ఆలయం వెనుక ఒడి పట్టి పొర్లుదండాలు పెట్టడం, కొబ్బరి కాయ బంధనం చేసే దృశ్యాలు కనిపించాయి. కోరికలు తీరిన భక్తజనులు కోడెనుకట్టి మొక్కులు చెల్లించుకున్నారు. ఒగ్గు పూజారులతో పట్నాలు వేయించారు.

మల్లన్న నామస్మరణతో మార్మోగిన ఐనవోలు క్షేత్రం

జాతరలో శివసత్తుల నృత్యాలు, ఢమరుక నాదాల హోరు

వెల్లివిరిసిన సంస్కృతి సంప్రదాయం : ఐనవోలులో ఆధ్యాత్మిక శోభ

విశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తజనం : పోలీసుల భారీ బందోబస్తు

స్వామి వారిని దర్శించుకున్న ప్రముఖులు

నేడు స్వామి వారి రథోత్సవం, ప్రభ బండ్ల ప్రదర్శన

కాగా, భోగి పర్వదినం పురస్కరించుకుని శనివారం ఆలయంలో అర్చక వేద పండితులు ప్రత్యేక పూజలు, అర్చనలు గావించారు. తోరణ బంధం ఏర్పాటు చేసి విఘ్నేశ్వర పూజ, పుణ్యావహచనం, స్వామి వారికి, దేవేరులకు నూతన పటుట్టు వస్త్రాలను,ఆభరణాలు అలంకరించారు. మహాన్యాసపూర్వక ఏకాదశి రుద్రాభిషేకాలు, మంత్రపుష్పం వంటి విశిష్ట పూజలు గావించారు.

నేడు మకర సంక్రాంతి - రథోత్సవం, ప్రభబండ్ల ప్రదర్శనలు...

నేడు ఆదివారం మకర సంక్రాంతిని పురస్కరించుకుని మల్లికార్జునస్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఆలయ అర్చక ప్రధాన అర్చకులు, వేద పండితుల నేతృత్వంలో ఉదయం నుంచి స్వామి వారికి అభిషేకాలు, విఘ్నేశ్వరపూజ, మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, అర్చనలు, మంత్రపుష్పం వంటి విశిష్ట పూజలు నిర్వహస్తారు. ఈ జాతర మహోత్సవాల్లో ప్రధానమైన స్వామి వారి రథోత్సవంతో పాటు ఆలయం చుట్టూ ప్రభ బండ్ల ప్రదర్శనలు నేడు ఆదివారం నుంచి తెల్లవారు జాము వరకు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు.

పోలీసుల బందోబస్తు

లక్షలాదిగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల రక్షణ కోసం పోలీసులు బందోబస్తు నిర్వహించారు. పోలీసు ఉన్నతాధికారుల పర్యవేక్షణలో జాతరలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు, నేరాలు, చోరీలు వంటివి చోటు చేసుకోకుండా ప్రశాంతంగా జరిగేలా పోలీసులు పకడ్బందీ చర్యలు చేపట్టారు. కంట్రోల్ రూం ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పోలీసులు బందోబస్తు చేపట్టి సేవలందించారు. భక్తులకు వైద్య సేవలందించేందుకు ఆరోగ్య శాఖ ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేసింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వివిధ శాఖల అధికారులు తగు ఏర్పాట్లు చేశారు.

వనదేవతలను దర్శించుకున్న ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్

నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలోని మేడారంలోని సమ్మక్క- సారలమ్మ వనదేవతలను శనివారం ములుగు జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ సకుటుంబ సపరివారంగా వనదేవతలను దర్శించుకున్నారు. పూజార్ల సంఘం అధ్యక్షుడు సిద్ధమైన జగ్గారావు ఆధ్వర్యంలో పూజారులు, ఎండోమెంట్ సిబ్బంది లు డోలు వాయిద్యాలతో ఆలయ సాంప్రదాయాల ప్రకారం ఘనంగా స్వాగతం పలికారు. సమ్మక్క-సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు వనదేవతలకు ఇష్టమైన పసుపు కుంకుమ, చీర, సారే సమర్పించి ప్రత్యేక మొక్కులు చెల్లించారు. పూజారులు ఎండోమెంట్ సిబ్బంది ములుగు జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జి పాటిల్‌ను, వారి బంధుమిత్రులకు వనదేవతల ప్రసాదం అందించి, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్ధబోయిన జగ్గారావు, సార్లమ్మ ప్రధాన పూజారి కాక సారయ్య, తుడుందెబ్బ మండల అధ్యక్షుడు గౌరబోయిన మోహన్ రావు, ఎండోమెంట్ సిబ్బంది బాలకష్ణ, సమ్మక్క పూజారి సిద్ధబోయిన మునీందర్ తదితరులు పాల్గొన్నారు.



వరంగల్ మీదుగా నేడు 'వందే భారత్' పరుగులు

ఉదయం 10:30 గంటలకు వర్చువల్‌గా ప్రారంభించనున్న ప్రధాని మోడీ

సౌత్ సెంట్రల్ రైల్వేలో రెండు రాష్ట్రాల మీదుగా మొదటి హైస్పీడ్ ట్రైన్



నవతెలంగాణ-మట్టెవాడ

అత్యాధునిక హంగులతో పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో తయారై ఉత్తర భారత దేశంలో పరుగులు పెడుతున్న వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు దక్షిణ భారత రాష్ట్రాలైన రెండు తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజల ప్రయాణ సమయాన్ని తగ్గిస్తు త్వరగాగమ్యాన్ని చేర్చేవిధంగా మొట్టమొదటి హైస్పీడ్ రైలు ఆదివారం ప్రధాని చేతులగా మీదుగా ప్రారంభోత్సవానికి సర్వం సిద్ధమైంది. తెలుగు ప్రజల పండగ సంక్రాంతి పర్వదినాన ఉదయం 10:30 గంటలకు సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో ప్రధాని మోడీ వర్చువల్‌గా రిమోట్ కంట్రోల్ స్విచ్ ఆన్ చేయడం ద్వారా వందే భారత్ రైలు సేవలను ప్రారంభించనున్నారు. సికింద్రాబాద్-విశాఖ పట్టణం మధ్య వారానికి 6 రోజులు ఆదివారం మినహావందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు పరుగులు పెట్టనుంది.

వర్చువల్ గా రిమోట్ కంట్రోల్ ద్వారా ప్రారంభం

దేశ ప్రధాని మోడీ న్యూఢిల్లీ నుండి వర్చువల్‌గా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో వందే భారత్ ఎక్స్‌ప్రెస్ 02844 రిమోట్ కంట్రోల్ ద్వారా ప్రారంభించనున్నారు. ప్రధాని మోడీ రిమోట్ స్విచ్‌ఆన్ చేసిన వెంటనే సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో కేంద్ర రైల్వే మంత్రి అశ్విన్‌వైష్ణవ్, కేంద్ర పర్యటక శాఖ మంత్రి కిషన్‌రెడ్డిలు జెండా ఊపి ట్రైన్‌ను ప్రారంభించనున్నారు.

అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో వందేభారత్ రైలు

పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో గంటకు 180 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించే వందే భారత్ రైలుపూర్తి ఏసికోచ్‌లతో, సీసీ కెమెరాల పర్యవేక్షణలో సిట్టింగ్ చైర్‌లతో కూడుకొని ఉన్నది. 20833/20834 నెంబర్‌తో సికింద్రాబాద్-విశాఖ పట్నం మధ్య ప్రయాణిస్తూ వరంగల్, ఖమ్మం, విజయవాడ, రాజమండ్రి రైల్వే స్టేషన్‌లో ఆగుతూ గమ్యస్థానానికి చేర్చుతుంది. ఇప్పటికే బుకింగ్ ప్రారంభం కాగా సికింద్రాబాద్ నుండి విశాఖపట్నంకు రూ.1665లు, విజయవాడకు రూ. 905లు, రాజమండ్రి రూ.1370లు ఉండే అవకాశాలు ఉన్నట్లుగా రైల్వే వర్గాలు తెలిపాయి. సికింద్రాబాద్ నుండి వరంగల్‌కి సిట్టింగ్ చైర్ రూ.520లు, ఎకనామికల్ చైర్ రూ.1005లు, ఖమ్మం వరకు రూ.750లు, విశాఖపట్నం నుండి వరంగల్‌కు సిట్టింగ్ చైర్ రూ.1310లు, ఎగ్జిక్యూటివ్ చైర్ రూ.2540లుగా ఉన్నాయి.

వరంగల్ రైల్వే స్టేషన్‌లో ఘనంగా స్వాగతం ఏర్పాట్లు

మధ్యాహ్నం 12:30 ప్రాంతంలో వరంగల్‌కు వచ్చే వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలుకు వరంగల్ రైల్వే స్టేషన్ అధికారులు ఘనంగా స్వాగతం పలికేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. తూర్పు ఎమ్మెల్యే, వరంగల్ ఎంపీతో పాటు ఎమ్మెల్సీలు ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు స్వాగతం పలికేందుకు విచ్చేస్తున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ప్రారంభంరోజు సందర్భంగా ప్రజలు సందర్శించేందుకు వీలుగా సికింద్రాబాద్‌లో ప్రారంభమైన రైలు చర్లపల్లి, భువనగిరి, జనగాం, కాజీపేట జంక్షన్‌లో ఆగుతూ వరంగల్‌కు చేరుకున్న వెంటనే ఘనంగా స్వాగతం పలికేందుకు అధికారులు సర్వం సిద్ధం చేశారు.

గుండెపోటుతో మేజర్ సాయికిరణ్ మృతి



నవతెలంగాణ-పరకాల

గుండెపోటుతో మేజర్ సాయి కిరణ్ మతి చెందిన సంఘటన శనివారం పట్టణంలోని మల్ల రెడ్డి పల్లె వీధిలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం దూడపాక సాయి కిరణ్ (31) జమ్మూ కాశ్మీర్లో మేజర్ గా విధులు నిర్వర్తిస్తూ సంక్రాంతి పండుగ సెలవుల కోసం పరకాలకు రావడం జరిగిందని శనివారం ఉదయం తల్లిదండ్రులతో మాట్లాడుతూనే ఒకేసారి కుప్పకూలిపోయి మృతిచెందడంతో మల్లారెడ్డిపల్లె వీధిలో కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతుడికి భార్య, కుమారుడు, తల్లిదండ్రులు ఉన్నారు.

పండుగలు ఆశ్రమాల్లో నిర్వహించడం అభినందనీయం

ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్



నవతెలంగాణ-హన్మకొండ

పండుగలు ఆశ్రమాలలో నిర్వహించడం అభినందనీయమని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. సంక్రాంతి పర్వదినం పురస్కరించుకొని శనివారం హనుమకొండ మల్లికాంబ మనోవికాస కేంద్రంలో జరిగిన భోగి వేడుకలకు ముఖ్యఅతిథిగా వినయ్ భాస్కర్ హాజరయ్యారు. భోగి సందర్భంగా మల్లికాంబ మనోవికాస కేంద్రంలోని మానసిక వికలాంగుల విద్యార్థులతో భోగి మంటలు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పండుగలు ఇలా ఆశ్రమాల్లో నిర్వహించడం అభినందనీయమని ఆయన అన్నారు. మనోవికాస కేంద్రంలోని వారందరికి ఎల్లవేళలా తాను అండగా ఉంటానని సమాజంలోని పలు స్వచ్ఛంద సంస్థలు, దాతలు ఇట్లాంటి వారి సామాజిక బాధ్యతను పంచుకోవాలని కోరారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ మిర్యాలకార్ దేవేందర్ ఆధ్వర్యంలో నూతన దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 30వ డివిజన్ అధ్యక్షులు పొడిశెట్టి అనిల్,కార్పొరేటర్ రావుల కోమల కిషన్,మాజీ డిప్యూటీ మేయర్ ఖాజా సిరాజుద్దీన్,అపార్ట్మెంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు కేశవ రెడ్డి మరియు ఆశ్రమ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.


కనకదుర్గమ్మ దేవాలయ భూమి కబ్జా



నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని కనకదుర్గమ్మ ఆలయ భూమిని చుట్టుపక్కల రైతులు కబ్జా చేసిసాగు చేసుకుంటున్నారు. ఆలయ పునర్నిర్మాణ పనులకోసం అన్ని కులా ల పెద్దమనుషులు ఏకమై తహసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం సమర్పిం చగా సర్వే చేసి రెవెన్యూ అధికారులు హద్దులు నిర్ణయించి హద్దురాళ్ళు పాతారు. నిర్మాణ పనుల కోసం స్థానిక సర్పంచి, తోటి గ్రామస్తులతో అక్కడికి చేరుకోగా హద్దురాలను విరగొట్టి కర్రలతో దాడికి యత్నించగా స్థానిక సర్పంచ్ కందగట్ల రవి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. పోలీసులు విచారణ చేపట్టి నలుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వీరభద్రరావు తెలిపారు. సర్పంచ్ కందగట్ల రవి కథనం ప్రకారం... శాయంపేట గ్రామంలోని కనకదుర్గ ఆలయానికి రెండు ఎకరాల 20 గుంటలస్థలం ఉంది. ఆలయాన్ని పట్టించుకోక పోవడంతో ఆలయ స్థలాన్ని చుట్టు పక్కల రైతులు కబ్జాచేసి పంటసాగు చేసుకుంటున్నారు. ఆలయ పునర్నిర్మాణం కోసం ఇటీవల అన్ని కులాలకు చెందిన పెద్దమ నుషులు ఏకమై స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో కనకదుర్గ ఆలయానికి హద్దులు నిర్ణయించాలని వినతి పత్రం సమర్పించారు. దీంతో రెవెన్యూ అధికారులు సర్వేచేపట్టి సర్వేనెంబర్ 40/5 లో 8 ఫీట్లదారి 4గుంట ల భూమిని కేటా యించగా హద్దురాళ్ళను పాతారు. దీంతో సర్పంచ్ ఆలయ నిర్మాణం కోసం భూమిని చదును చేయించారు. శనివారం సర్పంచ్ రవి, గ్రామస్తులు బాసాని లక్ష్మీనారాయ ణ, వంగరి సాంబయ్య, విను కొండ శంకరాచారి పనులు చేయుటకు దేవాలయ భూమిలోకి వెళ్ళగా రైతులు ఐరబో యిన శంకర్, రమేష్, వనమ్మ, రమేష్ అక్కడికి చేరుకొని హద్దురాలను విరగొట్టారు. చదునుచేసిన భూమిలో నీరుపా రించినట్లు తెలిపారు. వారికి సర్ది చెప్పే ప్రయత్నం చేసిన ప్పటికీ రైతులు దుర్భసలాడుతూ, వారి చేతిలో ఉన్న పార లు, కర్రలతో దాడికి యత్నించినట్లు తెలిపారు. దీంతో స్థాని క సర్పంచ్ తమపై దాడికి యత్నించిన నలుగురు రైతులపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. సర్పంచి రవి ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేపట్టి నలుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వీరభద్రరావు తెలిపారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక





యువ జ్యోతి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలు

నవతెలంగాణ-నల్లబెల్లి

మండల కేంద్రంలోని యువజ్యోతి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని శనివారం కబడ్డీ పోటీలను యూత్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు ధామ సాంబయ్య నిర్వహించారు. నేడు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కబడ్డీ పోటీలలో ప్రథమ స్థానం మేడపల్లి గ్రామ యువకులు, ద్వితీయ స్థానం రుద్రగూడెం గ్రామ యువకులు కైవస చేసుకున్నారు . ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నానేబోయిన రాజారాం, వైస్ ఎంపీపీ గందే శ్రీలత శ్రీనివాస్ గుప్తా, ప్రభుత్వ ఉపాధ్యాయుడు యాకుబ్ రెడ్డి, పి ఈ టి ప్రవీణ్, ఇతర గ్రామాల క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ కన్నారం నూతన కమిటీ

నవతెలంగాణ-వేలేరు



హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాయిని రాజేందర్ రెడ్డి, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జి సింగపురం ఇందిరల ఆదేశాల మేరకు వేలేరు మండలం కన్నారంలో మురవత్ లక్ష్మణ్‌నాయక్, కత్తిసంపత్ ఆధ్వర్యంలో కన్నారం గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీనీ ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా మాచర్ల చందర్, గౌరవ అధ్యక్షులుగా కొడపర్తి రాములు ఉపాధ్యక్షులుగా మల్లం అజయ్, ఇరుగు సదానందం, ప్రధాన కార్యదర్శిగామద్దిక మల్లయ్య కార్యదర్శులుగా జక్కుల రాజయ్య, ముడికే యాదగిరి, కార్యదర్శి గంగారావేణి రమేష్, జక్కుల గట్టయ్య, సలహాధరులుగా కోలుగురి జయరాజ్, జక్కుల బొందయ్య, కార్యవర్గ స భ్యులు మాచర్ల రాజు, సందవేణి రమేష్, మల్లం భాగ్య, మీడిదొడ్డి శాంత, మల్లంఅరవింద్, మాచర్ల మనోజ్‌లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో వేణుగోపాల్‌రెడ్డి, జుర్రు సంపత్, రాజయ్యసూత్రపు కొమురయ్య, పాషా, ఎడపెల్లి నవీన్ పాల్గొన్నారు.

సంక్రాంతి పండుగ సిరులను కురిపించాలి

నవతెలంగాణ-ఆత్మకూర్

సంక్రాంతి పండుగ మండల ప్రజలకు సిరులు కురిపించాలని ఆత్మకూర్ ఎంపీపీ మార్కసుమలత-రజనీకర్,జడ్పీటీసీ కక్కెర్ల రాధికరాజు అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా శనివారం ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల జీవితాల్లో ఆనందాలు విరిసి సంక్రాంతి సాక్షిగా మన జీవితాల్లోనూ మార్పు రావాలన్నారు.మన ఆచారాలు సంప్రదాయాల కలబోతే సంక్రాంతి అని దీనికి ప్రత్యేకతలెన్నో ఉన్నాయని,మనిషి ధర్మకర్తగా ఉంటూ ప్రకతి సహకారాన్ని అందిపుచ్చుకుంటు తన సహకారాన్ని ప్రకతికి అందిస్తూ ఉంటే జీవకోటి జీవితం సాఫీగా సాగుతుందన్నారు.వాకిట్లో అందమైన రంగవల్లికలు, ఆకాశంలో విహరించే గాలి పటాలు,ఘుమఘుమ వాసన ఇచ్చే సంప్రదాయ వంటకాలు, మరెన్నోఆనందాలవేదిక ఈ సంక్రాంతి పండుగ అని అన్నారు.

మల్లికాంబ మనోవికాస కేంద్రంలో దుప్పట్ల పంపిణీ

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



మిర్యాల్ కార్ సూరజ్ రాజ్ ఛారిటబుల్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో క్రీశే మిర్యాల్ రాజన్న, క్రీశే మిర్యాల్‌కార్ బాలమ్మ, క్రీశే మిర్యాల్‌కార్ రవీందర్, మిర్యాల్‌కార్ సూరజ్‌రాజ్, రంజీత్ రాజ్, జ్ఞాపకార్థం సంక్రాంతి పండుగా సందర్భంగా మల్లికాంబ మనోవికాస కేంద్రం లోని దివ్యంగులైన చిన్నారులకు ప్రభుత్వ చీఫ్‌విప్ వరంగల్ పశ్చిమ దాస్యం వినయ్ భాస్కర్ చేతుల మీదుగా బహుమతులు అందించడం జరిగింది. వీరు మాట్లాడుతూ మాజీ కార్పొరేటర్ మిర్యల్ కార్ దేవందర్ వారి తల్లిదండ్రులు వారి కుమారుడి జ్ఞాపకార్థం ఇలాంటి మానసిక దివ్యాంగులైన చిన్నారులకు పండుగ సందర్భంగా బట్టలు పాదరక్షలు పంపిణీ చేయడం అనేది అభినందించ దగిన విషయం. ప్రజలు అందరు కూడ వారి ఇండ్లల్లో జరిగే కార్యక్రమాలు ఇటువంటి పిల్లల మధ్యలో జరుపుకోవాలని కోరారు. తదుపరి మల్లికాంబచిన్నారులతో కలిసి భోగిమంటలు వేసి హరిదాసుల వేషధారణలు వేసిన చిన్నారులకు బహుమతులు అందించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ రావుల కోమలకిషన్, మాజీడిప్యూటీ మేయర్‌కాజా సిరారుద్దిన్, మాడిశెట్టి శ్రీధర్, భరస డివిజన్ అధ్యక్షులు, రావులకర్ వెంకటేష్, మీర్యల్ కార్, సందీప్‌రాజ్, కోయాల్కర్ నర్సింగ్ లాల్, మతెటి రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించాలి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



హన్మకొండ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈరోజు సి ఐ హన్మకొండ ట్రాఫిక్ సీఐ రవికుమార్, వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆదేశాల మేరకు, ట్రాఫిక్ డీసీపీ పుష్ప రెడ్డి,ఏసీపీ మధుసూదన్ ఆదేశానుసారం గత మూడేళ్లుగా చౌరస్తాలో గల సగరవీధి బ్రాహ్మణవాడలో వివిధ ప్రదేశాల నుండి షాపింగ్ కోసం వచ్చే వాహనాలు తమ కార్లను రోడ్డుపై పార్కింగ్ చేసి వెళుతుండడంతో వాహనాలు ముందుకు వెళ్లే క్రమంలో లాంగ్ హారన్ కొడుతుండడంతో స్థానిక ప్రజలు, దుకాణ యాజమానులు ఇబ్బందులు పడుతున్నామని వరంగల్ సీపీకి ఫిర్యాదు చేశారు. వెంటనే హన్మకొండ ట్రాఫిక్ సిఐ, ఏసీపీ మధుసూదన్ పర్యవేక్షణలో శేఖర్‌బాబు సిబ్బందితో వెళ్లి బారికేడ్స్ కోన్స్ ఏర్పాటు చేసి సగర వీధిలో పార్కింగ్ చేయకుండా చర్యలుతీసుకున్నారు.

దేశ ప్రజల ఆకలి తీరుస్తున్న ఎఫ్‌సీఐ

నవతెలంగాణ-కాజీపేట



భారతదేశంలోని పేద ప్రజలందరికీ ఆకలి తీర్చిన గొప్ప చరిత్ర ఎఫ్‌సీఐది అని ప్రముఖ రచయిత అంపశయ్య నవీన్ అన్నారు. ఫుడ్‌కార్పోరేషన్ ఆఫ్ ఇండియా 59వ ఫౌండేషన్ డే వేడుకలను శనివారం ఖాజీపేటలోని ఎఫ్‌సీఐ ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిలుగా ప్రముఖ రయితలు అంపశయ్య నవీన్, కీర్తి పురస్కార గ్రహీత నాగిళ్ల రామశాస్త్రీతో పాటు వరంగల్ డివిజనల్ మేనేజర్ ప్రఖర్ వర్మ, ఏజీఎం సుస్మిత్, చక్రవర్తి హాజరై ఎఫ్‌సీఐ అవరణంలో మొక్కలునాటారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో అంపశయ్య నవీన్ మాట్లాడుతూ భారత ఆహార సంస్థ గతంలో భారత దేశంలోని పేద ప్రజలందరికి ఆకలిని తీర్చిన గొప్ప చరిత్ర కలిగిందన్నారు. అనంతరం నాగిళ్ల రామశాస్త్రీ మాట్లాడుతూ భారత దేశంలో ఆహార సంస్థను ఏర్పాటు చేయడం వలన పేద ప్రజలకు ఎంతో మేలు జరిగిందని అన్నారు. అనంతరం డిఎం ప్రఖర్ వర్మ మాట్లాడుతూ భారత ఆహార సంస్థ నేటికి అనేక పేద ప్రజలకు ఆకలి తీరిస్తుందని, భారత ఆహార సంస్థ కరోనాటైమ్‌లో పేదప్రజలకు ఆకలితీర్చేందుకు కృషి చేసిందన్నారు. అనంతరం ముఖ్య అతిథులను జ్ఞాపికలు, శాలువాలతో ఘనంగా సత్కారించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌సిఐ అడ్మిని సెక్షన్ మేనేజర్ వేణు, ఎఫ్‌సిఐ డిపో మేనేజర్లు నర్సింహారెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, శ్రీకాంత్ కుమార్, హెచ్‌ఏ సెక్షన్ మేనేజర్ ధీరాజ్, వినోద్‌కుమార్‌రెడ్డి, అజ్మీర జగ్గునాయక్, వివిధ సెక్షన్లల మేనేజర్లలు, జనరల్, డిపో, క్యూసీ సెక్షన్లల సిబ్బంది పాల్గొన్నారు.

బాలవికాసలో సంక్రాంతి వేడుకలు

నవతెలంగాణ-కాజీపేట



కాజీపేట మండలం ఫాతిమా నగర్ నందు గల బాల వికాససంస్థ కార్యాలయం నందు సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకలలో భాగంగా కెనడా ఇథియోపియా, సూడాన్ దేశాల నుండి హాజరైన ప్రతినిధులు పాల్గొని తెలుగు సాంస్కతి సాంప్రదాయాలను అద్దం పట్టేలా సాంప్రదాయ దుస్తులు ధరించి ముగ్గులు వేశారు. అనంతరం పిండి వంటలను రుచి చూశారు. ఈ సందర్భంగా బాలవికాస వ్యవస్థాపకురాలు బాల తెరిసా మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సంక్రాంతి వేడుకలను వివిధ దేశస్థులతో ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో ఆండ్రేజింగ్ గ్రాస్, సాపార్ ప్రెసిడెంట్ ఎరిక్, సోపార్ డైరెక్టర్ శోభ, పిడిటిసి డైరెక్టర్ సునీత, శౌరి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంస్కృతి, సాంప్రదాయాల మేళవింపే సంక్రాంతి : సింగరేణి జీఎం శ్రీనివాసరావు

నవతెలంగాణ-భూపాలపల్లి

సంస్కృతి సంప్రదాయాల మేలవింపే సంక్రాంతి పండుగ అని సింగరేణి ఏరి జీఎం శ్రీనివాసరావు అన్నారు. శనివారం భూపాలపల్లి మున్సిపల్ పరిధిలోని 1000 కోటర్స్ లో సిపిఐ, ఏఐటియుసి ఆధ్వర్యంలో ఘనంగా ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి భూపాలపల్లి సింగరేణి జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా హాజరై గెలుపొందిన మహిళలకు బహుమతులను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ సంస్కృతీ, సాంప్రదాయ లకు నిలయంగా ఉన్న పండగలలో సంక్రాంతి పండుగ అతి ముఖ్యమైనదని, భారతదేశంలో విభిన్న మతాలు, విభిన్న కులాలు సాంస్కతిక రంగాలకు నిలయంగా ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా మన దేశంలో ఉన్నాయని సంస్కృతి సాంప్రదాయాలు మరుగున పడకుండా చూసుకో వాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని గుర్తు చేశారు. అనంతరం ముగ్గుల పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్ర మంలో ఏఐటియుసి డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కొరిమి రాజ్‌కుమార్, మాతంగి రాంచంద ర్, కొరిమి సుగుణ, ప్రవీణ్ కుమార్,నారాయణ, ఉమామహేశ్వర్‌రావు, తాళ్ల పోషం, రమేష్, శ్వేత,సదయ్య, మల్లయ్య, 150మంది మహిళలు ముగ్గుల పోటీలు పాల్గొన్నారు.



నిరుపేద వైద్య విద్యార్థినికి సింగిల్ విండో చైర్మన్ ఆర్థిక చేయూత

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలంలోని ఎడపల్లి అనే కుగ్రామం నుండి వేమునూరి భాగ్యలక్ష్మి ఇటీవల నీట్ పరీక్షలో ఉత్తీర్ణురాలై డాక్టర్ సీటు సాధించిన సందర్భంగా నిరుపేద విద్యార్థికి పెద్దమనసుతో మహాదేవపూర్ సింగిల్ విండో చైర్మన్ చల్ల తిరుపతయ్య శనివారం ఆర్థిక సహాయం అందించి చేయూతనిచ్చారు.మండలంలో ఎస్సీ మాదిగ సామాజికవర్గం నుండి నిరుపేద కు టుంబంలో పుట్టి మొట్టమొదటిసారిగా వైద్య కళాశాల లో సీటు సాధించిన వేమునూరి భాగ్యలక్ష్మిని పలు సంఘాల, ప్రముఖులు సన్మానించి, అభినందించిన విషయం తెలిసినదే. తనకున్న నలుగురు కుమార్తెల ను ఎంతో కష్టానికి ఓర్చుకుంటూ ఉన్నత విద్యలను చదివించేందుకు ప్రయాస పడుతున్న వేమునూరు జక్కయ్యను కూడా ఈ సందర్భంగా పలువురు అభినందించారు. దళిత సమాజం వేమునూరి జక్కయ్య కుటుంబాన్ని ఆదర్శంగా తీసుకొని పిల్లలకు విద్యాబుద్ధులు చెప్పించాలని ఈ సందర్భంగా చల్లా తిరుపతయ్య విజ్ఞప్తి చేశారు. కళాశాలలో ఖర్చులకు ఇబ్బంది పడుతున్న దృష్ట్యా పెద్ద మనసుతో స్పందించిన చల్ల తిరుపతయ్య రూ.20 వేలు శనివారం వేమునూరి భాగ్యలక్ష్మికి అందించి అభినందించారు.

వైద్య విద్యలో పట్టా తీసుకొని నిరుపేదలకు సేవ చేస్తూ ఆదర్శంగా నిలవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. జక్కయ్యతనకు చాలా ఆప్తుడని ఆయన అనేక కష్టాలు తనకు స్వయంగా తెలుసునని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.

ఉన్నత విద్యను అభ్యసించిన చల్లా తిరుపతయ్య రాజకీయంలో ఉండి కుదురుపల్లి, ఎడపల్లి గ్రామాల ప్రజలకు ఎప్పుడూ అండగా నిలుస్తున్నాడని టిఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు జక్కయ్య ఆయనకు ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. దళిత సమాజంలో ఎ పుట్టి ఉన్నత చదువులు చదువుకుందామనుకున్నా పరిస్థితులు అనుకూలించని ప్రస్తుత తరుణంలో చల్ల తిరుపతయ్య వేమునూరు భాగ్యలక్ష్మి కి ఆర్థిక సహాయం అందించడం పట్ల టిఆర్ఎస్ మండల కార్యవర్గ సభ్యులు సకినారపు చందు, అంబేద్కర్ సంఘం డెవలప్మెంట్ కమిటీ అధ్యక్షులు లింగాల సమ్మయ్య, దళిత నాయకులు మోతే సమ్మయ్య, చేకుర్తి పోచయ్య, దుర్గాప్రసాద్ తదితరులు చల్ల తిరుపతయ్య సాయపడే గుణానికి కతజ్ఞతలు తెలిపారు.



హాత్‌సేహాత్ జోడో యాత్రను జయప్రదం చేయాలి

టీపీసీసీ సభ్యులు గండ్ర సత్యనారాయణరావు



నవతెలంగాణ-శాయంపేట

ఈ నెల 26 నుండి చేపట్టబోయే హాత్ సే హాత్ జోడో యాత్రను విజయవంతం చేయాలని టీపీసీసీ సభ్యులు, భూపాలపల్లి నియోజకవర్గ ఇంచార్జీ గండ్ర సత్యనారాయణరావు కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో హాత్ సే హాత్ జోడో యాత్ర సన్నాహక సమా వేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని మాట్లాడారు. ఏఐసీసీ పిలుపు మేరకు జనవరి26 నుంచి భూపాలపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా హాత్‌సే హాత్ జోడో కార్యక్రమాన్ని నిర్వహించనున్నామన్నారు. భారత్ జోడోయాత్ర రాహుల్ గాంధీ కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు పాదయాత్ర చేస్తున్న సందర్భంలో పాదయాత్రలో రాహుల్ గాంధీ ప్రజలు, రైతులు, యువకుల సమస్యలను తెలుసుకుంటూ పాదయాత్ర కొనసాగుతుందని, రేపు రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రూ.2లక్షల రైతు రుణమాఫీ చేస్తామని, ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుబంధం చేస్తామని, నకిలీ పురుగుల మందులు, నకిలీ విత్తనాలను అరికట్టడానికి కఠినచట్టం తీసుకొస్తామన్నారు. రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఏఐసీసీ ఇచ్చిన పిలుపు మేరకు జనవరి 26 నుంచి ప్రతి ఇంటికి, ప్రతి గడపకు రాహుల్ గాంధీ ఇచ్చిన సందేశాన్ని తీసుకువెళ్తూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ప్రజలకు వివరించాలని సూచించారు. కార్యకర్తలు అందరూ కలిసి పని చేయాలన్నారు.

కాంగ్రెస్ పార్టీలోకి చేరిక

ఆరేపల్లి గ్రామానికి చెందిన టిఆర్ఎస్ నాయకుడు కుసుంబ రాజు గండ్ర సత్యనారాయణ రావు సమక్షంలో పార్టీలో చేరగా ఆయనకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సమావేశంలో నాయకులు చింతల భాస్కర్, దుబాసి కష్ణమూర్తి, నిమ్మల రమేష్, చిందం రవి, మార్కండేయ, లక్ష్మీనారాయణ, రఫీ,రాజు,కట్టయ్య,రాజేందర్, కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

గొర్రెల పెంపకందారు కుటుంబాన్ని ఆదుకోవాలి : జీఎంపీఎస్

నవతెలంగాణ-ఎల్కతుర్తి

మండలంలోని దండేపల్లి గ్రామానికి చెందిన మాదం బిక్షపతి చెందిన గొర్రెలు చనిపోయి తీవ్రంగా నష్టపోయిన మాదం బిక్షపతి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల రమేష్, జిల్లా కమిటీ సభ్యులు ఎల్లా బోయిన రవీందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం గొర్రెలు చనిపోయి నష్టం పోయిన మాదం బిక్షపతి కుటుంబాన్ని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం, హనుమకొండ జిల్లా ప్రతినిధి బందం పరామర్శించారు. గొర్లు చనిపోయిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. వెంటనే గొర్రెలు మేకల పెంపకం దార్లసహకారసంస్థ రాష్ట్రచైర్మన్ దూదిమెట్ల బాలరాజు స్థానిక ఎమ్మెల్యే వోడిదల సతీష్‌బాబు, పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ కెవి నారాయణ గారి ఫోన్లో వివరాలు తెలియజేశారు. వారు సానుకూలంగా స్పందించారు. అనంతరం కాడబోయిన లింగయ్య మాట్లాడుతూ తరతరాలు గా గొర్రెలు మేకల పెంపకం వత్తిపై ఆధారపడి తమ కుటుంబాన్ని పోషించు కుంటున్నారు. బుధవారం ఉదయం రోజువారీగా తమ గొర్రెల మేత కోసం బయటికి తోలుకు పోయారు గొర్రెలు మేస్తున్న సమయంలో కాజీపేట నుండి బల్లర్ష వైపువెళ్లే దానాపూర్ ఎక్స్‌ప్రెస్ రైల్ ఢీకొని 65 గొర్రెలు చనిపోయి. సుమారు 6 లక్షల రూపాయలు నష్టం జరిగింది. నష్టపోయిన కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల నాయకులు రవి, రాజు తదితరులు ఉన్నారు.



క్వెస్టు సైన్స్ ఒలింపియాడ్లో రామన్ విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

డిసెంబర్ 2022లో క్వెస్ట్ ఒలింపియాడ్, హైదరాబాద్ వారు సైన్స్ జాతీయ స్థాయిలో ప్రతిభపాటవ పోటీలను నిర్వహించారు. శనివారం విడుదల ఈ పోటీల ఫలితాల్లో రామన్ విద్యార్థులు 2000లోపు 140 ర్యాంకులు సాధించగా అందులో జాతీయ స్థాయిలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచి 25లోపు ర్యాంకులను ఏడుగురు విద్యార్థులు సాధించారన్నారు. 3వ తరగతి నుండి జి.శ్రీకార్తికేయ 15వ ర్యాంకు, 6వ తరగతి నుండి జి. సుశాంత్ గౌతమ్ 8వ ర్యాంకు, 7వ తరగతి నుండి ఎస్.శ్రీసాయి మల్లిక్ 22వ ర్యాంకు, 8వ తరగతి నుండి ఆర్.జయంత్ 3వ ర్యాంకును, 9వ తరగతి నుండి వి.సహర్యా 14వ ర్యాంకు, 10వ తరగతి నుండి ఆతిఫ్ షరీఫ్ 18వ ర్యాంకు, సారాసమ్రిన్ 22వ ర్యాంకులను జాతీయ స్థాయిలో సాధించాలని తెలియజేయుటకు సంతోషిస్తున్నామన్నారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థులను, పాఠశాల కరెస్పాండెంటు రాజేష్ కుమార్ రామినేని, డైరెక్టర్ పురుషోత్తం తీర్థాల, మడికొండ ప్రిన్సిపల్ శ్రీమతి స్రవంతి, హన్మకొండ ప్రిన్సిపల్ నళినీశ్రీ లు మరియు గణిత అధ్యాపక బృందం జాతీయ స్థాయిలో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు శనివారం పుష్పగుచ్ఛాలతో అభినందించారు.

క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన మున్సిపల్ వైస్ చైర్మన్

నవతెలంగాణ-భూపాలపల్లి

భూపాలపల్లి మున్సిపాలిటీపరిధిలోని కాసింపల్లి బీఆర్ఎస్ యూత్ ప్రధాన కార్యదర్శి పోలవేణి మహేందర్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన క్రికెట్ టో ర్నమెంట్‌ను మున్సిపల్ వైస్‌చైర్మన్ కొత్త హరిబాబు హాజరై టాస్ వేసి ప్రారంభించారు.అనంతరం క్రికెట్ ఆడి అభిమానులను అలరించారు.ఈ కార్యక్రమంలో జంగేడు పిఎసిఎస్ చైర్మన్ మేకల సంపత్ కుమార్‌యాదవ్, బిఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షుడు కటకం జనార్దన్, కౌన్సిలర్ మంగళపల్లి తిరుపతి, బి ఆర్ ఎ స్ జిల్లా నాయకులు తాటి అశోక్ గౌడ్ , 12 వ వార్డు అధ్యక్షుడు మేనం రాజేందర్ 13వ వార్డు అధ్యక్షుడు గండి శ్రీనివాస్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బొంతలసతీష్, ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు పోలవేని అశోక్, ఎస్సీ సెల్ టౌన్ ప్రధాన కార్యదర్శి గోగుల మదన్ మోహన్, అర్బన్ యూత్ అధ్యక్షులు బుర్రగౌడ్, ఉపాధ్యక్షులు సామల హరీష్, 12వ వార్డుయూత్ అధ్యక్షులు కట్ట రాజేష్ , ప్రధాన కార్యదర్శి సోమారపు రవితేజ , 13వ వార్డు యూత్ ప్రధాన కార్యదర్శి జోరు రాజకుమార్, క్రీడా కమిటీ సభ్యులు సంగం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



వార్డు సభ్యురాలికి పరామర్శ

నవతెలంగాణ-ఆత్మకూర్

మండలంలోని అక్కంపేట గ్రామానికి చెందిన 6వ వార్డు సభ్యురాలు కడుదుల సుగుణ ఇటీవల అనారోగ్యానికి గురై సత్య హాస్పిటల్ లో ఉండగా శనివారం గ్రామసర్పంచ్ ఎన్కతాళ్ళ విజయఅంశాల్ పరామర్శించి ధైర్యాన్నిచ్చారు. సుగుణ ఆరోగ్య పరిస్థితిని ఎమ్మెల్యేకు తెలియపరుస్తానని కుటుంబ సభ్యులకు భరోసానిచ్చారు.



పరామర్శలో గ్రామ పార్టీ అధ్యక్షులు కూస కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి నాగనబోయిన దేవరాజు,వార్డు సభ్యులు కడుదుల లచ్చిరెడ్డి తదితరులు ఉన్నారు.

మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్

నవతెలంగాణ-మహాముత్తారం

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహా ముత్తారం మండలం పెగడపల్లి గ్రామంలో పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా జడ్పీ చైర్మన్ పుట్ట మధు ఆదేశానుసారం వాలీబాల్ ఆటల పోటీలు ఈనెల 16,17, నుండి నిర్వహిస్తున్నట్లు శనివారం నిర్వాకులుతెలిపారు. ఎంట్రీ రుసుము 500, చెల్లించాలని తెలిపారు. మొదటి బహుమతి రూ.5వేలు, రెండవ బహు మతి తో పాటు సీల్డ్ ఇవ్వనున్నట్లు వారు తెలిపారు. ఏ ఊరికి సంబంధించిన క్రీ డాకారులు ఆ ఊరి పేర ఆడాలని విజ్ఞప్తి చేశారు. క్రీడాకారులకు భోజవసతి లేద ని, ఒక జట్టులో ఆడిన వారు ఇంకొక జట్టులో ఆడకూడదని నిర్వాకులు నిర్ణయిం చారు. క్రీడాకారులు సమయపాలన పాటించాలని నిర్వాకులు బోడ బాలాజీ,7702687776, సర్పంచ్ 6305278886, జయపాల్ 9618980152 తెలిపారు.

కాంతి లేని సంక్రాంతి.?

పెరిగిన నిత్యావసర ధరలు - ఉచిత బియ్యం 5 కేజీలే

నవతెలంగాణ-మల్హర్‌రావు

సంక్రాంతి పండుగ వచ్చిందంటే ఏ ఇంట్లో చూసిన పిండి వంటలు ఘుమఘుమలే ఉంటాయి.వారం ముందునుంచే సకినాలు, గారేలు, కారపూస, లడ్డులు, అరిసెలు ఇలా రకరకాలు పేదోళ్ల మొదలు ఉన్నత కుటుంబాల వరకు తమ ఇంట్లో చేసుకొంటారు. వీటికి దొడ్డు బియ్యమే వాడతారు. సాధారణంగా పండగ పూట ప్రభుత్వాలు సబ్సిడీపై పంపిణీ చేసే నిత్యావసర సరుకులు అదనంగా అందిస్తాయి. కానీ ప్రభుత్వం అందించే బియ్యంలో కోత విధించి ఒక యూనిట్‌కు 5 కిలోలు మాత్రమే పంపిణీ చేశారు. అవికూడా సకాలంలో ఇవ్వలేదు. ఇందుకు తోడుగా నిత్యావసర సరుకులైన నూనెలు, పప్పులు, గ్యాస్ ధరలు ఆకాశాన్నంటడంతో పల్లెల్లో సంక్రాంతి శోభ కనిపించడం లేదు. మూడు రోజులపాటు జరుపుకునే సంక్రాంతి సంబరాల సందడి అంతంతామాత్రంగానే ఉంది. భోగి, సంక్రాంతి, కనుమ మూడురోజులపండగ సంబరాల్లో చిన్నారులు ఎగురించే పంతంగులు, హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దుల విన్యాసాలు పల్లెల్లో ఎక్కడ కారాలేదు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

నవతెలంగాణ-టేకుమట్ల



మండలంలోని కలికోట మానేరు నుండి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న మూడు ట్రాక్టర్లను శనివారం పట్టుకొని సజ్ చేసినట్లు ఎస్సై చల్ల రాజు తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం కలికోట గ్రామంలో పెట్రోలింగ్ చేస్తున్న క్రమంలో ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తున్న గొర్లవేడుకు చెందిన ఎడ్ల ప్రశాంత్, నేరేడుపల్లికి చెందిన సింగార వేణి సతీష్,బానోతు శ్రీను, నాగవత్ ప్రశాంత్, అందుకుతండాకు చెందిన సిద్దులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

విజేతలకు బహుమతులు ప్రదానం

నవతెలంగాణ-మహాదేవపూర్



మండలంలోని అన్నారం గ్రామంలో విజేతలైన క్రీడాకారులకు గ్రామ సర్పంచ్ రమాదేవి శేఖర్ ఎంపీటీసీ మంచినీళ్ల దుర్గయ్య లు శనివారం బహుమతులను అందజేశారు. సంక్రాంతి పండుగ వేడుకల్లో భాగంగా గ్రామ సర్పంచ్ రమాదేవి శేఖర్, ఎంపీటీసీ దుర్గయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వాలీబాల్‌లో కొమురం భీం జట్టు ప్రథమ బహుమతి రూ.2016లు, అంబేద్కర్ జట్టు రెండోబహుమతిగా రూ.1016లు గెలుపొందారు గెలుపొందిన క్రీడాకారులకు గ్రామ సర్పంచ్ ఎంపీటీసులు బహుమతులను అందజేశారు.

లక్ష్మీ దేవరా బోనాలను జయప్రదం చేయండి

నవతెలంగాణ-మల్హర్‌రావు



సంక్రాంతి పండగ సంబరాలు పురస్కరించుకుని మండల కేంద్రమైన తాడిచర్లలో ఆదివారం ముదిరాజ్ సంఘం ఆరాధ్యా దైవమైన లక్ష్మి దేవరా బోనాలు, పట్నాలను విజయవంతం చేయాలని ముదిరాజ్ సంఘ నాయకులు తెలిపారు. ప్రతి సంవత్సరం సంక్రాంతి పర్వదినాన జరగబోయే ఈ వేడుకను అందరూ కలిసికట్టుగా ఉండి విజయవంతం చేయాలి కోరారు. ముదిరాజ్ సంఘం నాయకులు అకుల రాజయ్య, గోస్కుల సమ్మయ్య, అకుల నారయణ, బోనగిరి శంకర్, కారుపాకల మొగిలి, ముద్రవేని కిష్టయ్య, చొప్పరి రాజు, వార్డు సభ్యులు కుంట సదానందం, బోనగిరి ఓదేలు, అకుల సదానందం కోరారు.

ఘనంగా భోగి పండుగ వేడుకలు

ప్రతి ఇంటి ముందు ముగ్గులు పిల్లలు పతంగుల ఎగరేత

నవతెలంగాణ-మహదేవపూర్



మహాదేవపూర్ మండలం కేంద్రంతోపాటుమండలంలోని అన్ని గ్రామాలలో సంక్రాంతి భోగి పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారుపిండి వంటలతో పాటు ప్రతి ఇంటి ముందు ముగ్గులు చిన్నపిల్లలు గాలిపటాలుఎగరవేసి ఆనందోస్తుల మధ్యఘనంగా బోయ పండుగను ఉదయం తెల్లవారుజామునభోగి మంటలు వేసుకొని తల స్థనాలు చేసుకొని కాళేశ్వరం దేవాలయం మండలగిరి వెంకటేశ్వర స్వామి ఆలయంకాలేశ్వరం దేవాలయం మందరగిరి వెంకటేశ్వరస్వామి ఆలయం, ఎల్కేశ్వరం సీతారామ స్వామి ఆలయం, సూరారం శివాలయం, అంబటిపల్లి అమరేశ్వర ఆలయం దర్శించే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా గోదాదేవి రంగనాయకుల కళ్యాణం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తిలకించారు ఆయా కార్యక్రమంలోప్రజా ప్రతినిధులు అధికారులు భక్తులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు దుస్తులు అందజేత



నవతెలంగాణ-మహాముత్తారం

యువత పెడదారిన పడకుండా క్రీడలను అలవాటు చే సుకుని రాణించాలని కానిస్టేబుల్ బోడ నర్మల్ సింగ్ అన్నారు. శనివారం మండలంలోని పెగడపల్లిలో క్రికెట్ క్రీడాకారులకు 15 టీషర్ట్స్ అందజేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి, శరీరక దఢత్వానికి ఉపయోగపడతాయన్నారు. స్థానిక క్రీడాకారులను ప్రోత్సహించేందుకు దుస్తులు అవసరమని అన్నారు. క్రీడలతో స్నేహభావం పెరగడంతో పాటు, యువత పెడదారిన పడకుండా క్రీడలను అలవాటు చేసుకుని రాణించాలని, తల్లిదండ్రులకు గొప్ప పేరు తీసుకురావాలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి



పురుగుల మందుతాగి ఆత్మహత్య చేసుకున్న రైతు సిరిబొమ్మల ప్రశాంత్ కుటుం బసభ్యులను శనివారం వైఎస్ అర్ తెలంగాణ పార్టీ జిల్లా అ ధ్యక్షుడు అప్పం కిషన్ మతుని కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్ర భుత్వం పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించకుండా రైతులను మో సం చేస్తుందన్నారు. సిరిబొమ్మల ప్రశాంత్ అనే యువరైతు రెండెకరాల మిర్చి సాగు చేయగా నల్లి పురుగు సోకి తోట మొత్తం నాశనం కాగా పెట్టుబడికి తెచ్చిన అప్పు లు తీర్చలేమనే అధైర్యంతో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం రైతులకు ఇవ్వాల్సిన సబ్సిడీలు కానీ రుణమాఫీ ఏకకాలంలో చేయకపోవడం వల్ల అనేక ఆర్థిక భారాలు రైతుల పై పడి అధైర్యంతో రైతులు చనిపోతున్నారని ప్రభుత్వం వెంటనే రైతుల పక్షాన రుణమాఫీ చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా యూత్ ప్రెసిడెంట్ దొండపాటి మధుకర్ రెడ్డి పెంట సంతోష్ శ్రీనివాస్ అచ్చ అశోక్ రాజు సంపత్‌లు పాల్గొన్నారు.



గులాబీ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మంత్రి సత్యవతి

నవతెలంగాణ-మహబూబాబాద్

భారతదేశ దిశ దశను ప్రణాళికయుతంగా మార్చి ప్రజలకు సురక్షితమైన పాలన అందించేందుకు సీఎం కేసీఆర్ స్థాపించిన బీఆర్ఎస్ పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి కార్యకర్తల కృషి చేయాలని మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. శనివారం మహబూబాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రి సత్యవతి రాథోడ్ 23 వార్డ్ కౌన్సిలర్ మారినేని శ్రీదేవిరఘు రూపొందించిన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ప్రజా కంటక పాలన సాగిస్తూ ప్రభుత్వ సంపదను కార్పొరేట్లకు దోచిపెడుతున్న కేంద్ర ప్రభుత్వం వైఖరి దేశాభివృద్ధికి విఘాతంగా మారింది అన్నారు. దేశంలో ఇంకా సాగునీటి యుద్ధాలు జరుగుతున్నాయని, తాగునీరు విద్యా వైద్యం కోసం ప్రజల అవస్థలు పడుతున్నారని, ఈ సమస్యలు సమస్యలు పరిష్కారం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ దేశవ్యాప్తంగా ఉన్న పార్టీలను బిజెపికి వ్యతిరేకంగా ఐక్యం చేస్తూ ముందుకు సాగుతున్నారని అన్నారు. ఈకార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు నూకల నరేష్ రెడ్డి, జెడ్పిటిసిలు గూగు లోతు సుచిత్ర, రావుల శ్రీనాథ్ రెడ్డి,మేకపోతుల శ్రీనివాసరెడ్డి, ఎంపీపీలు ఎర్రబెల్లి మాధవి, టిఆర్ఎస్ నాయకులు చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు అండగా సీఎం కేసీఆర్ : మంత్రి సత్యవతి



నవతెలంగాణ-మహబూబాబాద్

నిరుపేదల ఆరోగ్యానికి అండగా తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం నిలుస్తోంది అని, ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తుందని మంత్రి సత్యవత రాథోడ్ అన్నారు. శనివారం మానుకోటలో మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి సత్యవతి రాథోడ్ 79 మంది లబ్దిదారులకు 30 లక్షల 71 వేల 500 రూపాయల విలువగల చెక్కులను అందచేశారు. ఈ సందర్భంగా సత్యవతి రాథోడ మాట్లాడారు. పేద, మధ్య తరగతి ప్రజలకు ఆపత్కాలంలో సీఎం రిలీఫ్ ఫండ్ వరంలా మారిందని, ప్రజల ఆరోగ్యానికి తెలంగాణ ప్రభుత్వం భరోసాను కల్పిస్తున్నదని సత్యవతి రాథోడ్ అన్నారు. ఆపద సమయాల్లో ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు అండగా నిలుస్తున్నదని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పేదల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధను చూపిస్తున్నారని అన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న అనేక మందికి ఇప్పటికే ముఖ్యమంత్రి సహాయనిధి నుండి సహాయాన్ని అందించడం జరిగిందన్నారు. ఆనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలు స్థానిక నాయకుల ద్వారా మా దృష్టికి తీసుకువస్తే వారికి అండగా ఉంటామని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ కుమారి అంగోత్ బింధు, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల నరేష్ రెడ్డి, కురవి జడ్పిటిసి బండి వెంకట్ రెడ్డి, బయ్యారం పిఎసిఎస్ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొంపల్లి శ్రీనివాస్ రెడ్డి, గుగులోత్ శ్రీరామ్ నాయక్, బోడ శీను, హనుమ పాల్గొన్నారు.

ముగ్గుల పోటీలో ముస్లీం మహిళలకు ప్రథమ బహుమతి

నవతెలంగాణ-మహబూబాబాద్

మహిళలు రంగురంగుల రంగవల్లులు గొబ్బెమ్మలతో జరుపుకునే సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీలలో ముస్లిం మహిళా జహీరా ప్రథమ బహుమతి పొందారు.శనివారం 24వవార్డులో మారినేని కిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలలో ముస్లిం మహిళ జహీరాకు ప్రథమ బహుమతి వరించడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని 24వ వార్డులో లెనిన్‌నగర్‌లో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో వివిధ సామాజిక వర్గాలకు చెందిన 72 మహిళలు పాల్గొన్నారు. ఇందులో ముస్లిం మహిళా జహీరా వివిధ రంగులతో రంగవల్లులతో అందంగా ముగ్గు వేశారు. అందరికీ భిన్నంగా ముగ్గు మధ్యలో గొబ్బెమని పెట్టి పూలు పండ్లు ధాన్యాలు చల్లారు. అందుకే ఆమెకు మొదటి బహుమతి దక్కింది. ద్వితీయ బహుమతి చెడుపాక సుప్రజకు, తృతీయ బహుమతి పద్మావతికి దక్కింది. ప్రత్యేక బహుమతులకు గాను మౌనిక, సరిత, జ్యోతి, సుప్రియ, సంజన ఎన్నికయ్యారు. వీరందరికీ బహుమతి ప్రధానం చేశారు. ఇటీవల మృతి చెందిన రేషన్ డీలర్ మారినేని దామోదర్ జ్ఞాపకార్థం ముగ్గులపూడిలోపాల్గొన్న మహిళలందరికీ బహుమతిగా టిఫిన్ బాక్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయ నిర్ణేతలుగా విద్యుత్ శాఖ ఏఈ స్వప్న, ప్రభుత్వ ఉపాధ్యాయురాలు సునీత,అంగన్వాడి సులోచన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ డి.విజయ్, పిట్టల గోపాల్, దుర్గేష్, కొత్త ఇంద్రారెడ్డి, దిలీప్, బెజ్జం ఐలేష్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి

శాట్ అధ్యక్షుడు తీగల కృష్ణారెడ్డి




నవతెలంగాణ-తొర్రూర్‌రూరల్

యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని శాట్ అధ్యక్షుడు తీగల కృష్ణారెడ్డి అన్నారు. సంక్రాంతి పండుగ సంబరాల్లో భాగంగా శనివారం మండలంలోని అమ్మాపురం గ్రామంలో నవయుగ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యువతకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన క్రీడా పోటీలను కృష్ణారెడ్డి ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసికోల్లాసానికి,శారీరక దృఢత్వానికి ఎంతగానో దోహదపడతాయని, క్రీడాకారులు గెలుపు, ఓటములు సమానంగా భావించి, క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని కోరారు. క్రీడల్లో రాణిస్తే ఉద్యోగ అవకాశాలు ఉంటాయని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో యువతను ప్రోత్సహించి, వారికి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్న నవయుగ యూత్ అసోసియేషన్ సేవలు అభినందనీయమన్నారు.యూత్ అధ్యక్షుడు మార్క ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ అమ్మాపురం గ్రామంలో ప్రతి సంక్రాంతికి ఆనవాయితీగా ఆడపడుచులకు రంగవల్లుల పోటీలు నిర్వహించడం, నాటి భగత్ సింగ్ యూత్ నుండి నేటి నవయుగ యూత్ వరకు ప్రతి సంవత్సరం ముగ్గుల పోటీలు, వివిధ సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నవయుగ యూత్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు గుంటుక వెంకటేష్, సలహాదారులు మార్క శ్రీనివాస్, గట్టు సతీష్, మాచర్ల అరవింద్, గట్టు రాంబాబు, పున్నం సారయ్య, పబ్బోజు విజయ్, పంజాల సంతోష్, పాక మురళి, తుమ్మల సవీందర్ తదితరులు పాల్గొన్నారు.

భర్తపై హత్యాయత్నం చేసిన భార్య కొడుకు

నవతెలంగాణ-మహబూబాబాద్



గత కొన్నేళ్ల నుండే వేరు కాపురం ఉంటున్న భర్త లింగాల మనోహర్ పై భార్య లింగాల శారద కొడుకు లింగాల పవన్ కత్తితో దాడి చేసి గాయపరిచి చంపడానికి ప్రయత్నించిన ఘటన శనివారం మానుకోటలో నెలకొంది. పూర్తి వివరాల ప్రకారం భర్త లింగాల మనోహర్ భార్య శారద గత ఎనిమిది సంవత్సరాలుగా వేరుగా ఉంటున్నారు. కొడుకు పవన్ తల్లి వద్దనే ఉంటున్నారు. ఏమైందో ఏమో కానీ శనివారం గొడవపడ్డారు. తల్లి శారద భర్త మనోహర్‌ను గట్టిగా పట్టుకోవడంతో కొడుకు పవన్ కత్తితో తండ్రి పై దాడి చేసి గాయపరిచాడు. మనోహర్‌కు తల, అరచేతిపై చేతికి గాయాలయ్యాయి. బాధితుడు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఖమ్మం బహిరంగ సభను జయప్రదం చేయండి

సీపీఎం కేరళ సీఎం పినరై విజయన్ హాజరు - మానుకోట నుంచి 1,20,000 మంది తరలింపు

బీజేపీ సన్నాసుల పార్టీ - ప్రతీ మండలానికి ఇన్‌చార్జీలు నియామకం - మంత్రి సత్యవతి రాథోడ్

నవతెలంగాణ-మహబూబాబాద్

దేశ రాజకీయాలను మలుపు తిప్పుతూ ప్రజల ఆశలు ఆకాంక్షల తీర్చే బీఆర్ఎస్‌పార్టీ అధినేత ముఖ్యమంత్రి కేసీఆర్ ఖమ్మం కేంద్రంగా ఈనెల 18న నిర్వహించే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పిలుపు నిచ్చారు. శనివారం మహబూబాబాద్ లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి సత్యవతి మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తో పాటు కేరళ సీఎం పినరయి విజయను, పంజాబ్ సీఎం భగవంతుమాను, ఢిల్లీ సీఎం కేజ్రివాల్, మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్ పాల్గొంటారని తెలిపారు. సంక్షేమ పథకాలు అమలులో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలుస్తుంది అని అన్నారు. తెలంగాణ సంక్షేమ పథకాలను దేశవ్యాప్తంగా విస్తరించేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీని స్థాపించినట్లు తెలిపారు. దేశ ప్రజలకు దిశా నిర్దేశం చేసేందుకు బిఆర్ఎస్ పార్టీ ఏర్పడిన తర్వాత తొలిసారిగా ఖమ్మంలో నిర్వహించే భారీ బహిరంగ సభకు ప్రతీ కార్యకర్త తల్లి రావాలని పిలుపు నిచ్చారు. సమయం తక్కువగా ఉందని కార్యకర్తలు నాయకులు సమీక్షలు పెట్టుకుని కమిటీలు వేసుకొని జనం తరలింపుకు ముందుకు రావాలన్నారు. ప్రతి గ్రామాల వారీగా గ్రామ జనాభా ఓటర్లు సభకు తరలించే ప్రజల వివరాలను అందించాలని తెలిపారు. ప్రతి నియోజకవర్గ మండలం గ్రామం వార్డ్ వైస్‌గా కమిటీలు వేసుకొని జన తరలింపుకు కార్యకర్తలు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు.గ్రామాల వారిగా నాయకులు సర్పంచులు రచ్చబండ వద్ద సమావేశం నిర్వహించుకోవాలని ఖమ్మం సభ తరలింపు సన్నద్ధం కావాలని పిలుపు నిచ్చారు.



కెసిఆర్ రుణం తీర్చుకోవాలి

మానుకోటకు వరాల జల్లు కురిపించిన ముఖ్యమంత్రి కేసీఆర్ రుణం తీర్చుకోవాలంటే ఖమ్మం బహిరంగ సభకు భారీగా జన సమీకరణ చేయాలని మంత్రి సత్యవతి అన్నారు. ముఖ్యమంత్రి ప్రకటించిన రెసిడెన్షియల్ ఇంజనీరింగ్ కళాశాల కోసం నాలుగు స్థలాలను పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక పంపించామని తెలిపారు. జన బలంతో కేసీఆర్ మెప్పు పొందాలని తెలిపారు. మానుకోవడం కేసిఆర్ ఇప్పటికే మెడికల్ హబ్‌గా మార్చారని రాబోయే కాలంలో ఎడ్యుకేషన్ హబ్‌గా మారబోతుందని, ఇప్పటికే మెడికల్ కళాశాల వచ్చిందని, ఇంజనీరింగ్ కళాశాల వస్తుందని అన్నారు. గత రాజకీయాలకు నేటి రాజకీయాలకు పొంతనే లేదని అన్నారు. రాత్రిపూట కేవలం 6 గంటలే కరెంటు ఇచ్చేవారని ఇప్పుడు మనం 24 గంటలు కరెంటు ఇస్తున్నామని అన్నారు. నాడు మహిళలు వర్ష కాలంలో ఎండాకాలంలో నీళ్ల కోసం బిందెలు పట్టుకుని రోడ్లమీద పడి కాపులు కాసేవారని నేడు ఇంటింటికి స్వచ్ఛమైన నీరు నల్లల ద్వారా అందిస్తున్నట్టు తెలిపారు. నాడు జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రజలు చేపలు కొనుగోలు చేయడానికి మానుకోటకు వచ్చేవారని ఇప్పుడు ప్రతీ గ్రామాల్లో చెరువులు కాలువలు నీళ్లు పొంగిపొర్లుతున్నాయని చేపల సంపద పెరిగిందని అన్నారు.

పింఛన్ కోసం ఎవడు చస్తాడా అని చూసేవారు

గత ప్రభుత్వ హయాలలో ఇచ్చే 200 రూపాయల పింఛన్ కోసం ప్రజలు నానా ఇబ్బందులు పడ్డారని, కొత్త పింఛన్ మంజూరు కావాలంటే ఆ గ్రామంలో ఒకరు చస్తేనే కొత్తవారికి పింఛన్ వచ్చేదని, కొత్త పింఛన్ దారులు ఎదురు చూడాల్సిన దుస్థితి ఉండేదని అన్నారు. నేడుకెసిఆర్ 200 రూపాయలు పింఛను వృద్దులు, వితంతువులకు 2,000 రూపాయలు, వికలాంగులకు 3000 రూపాయలు ఒకటో తారీఖున ఇస్తున్నట్లు గుర్తు చేశారు. ఈ పరిస్థితిని ప్రజలకు వివరించాలని అన్నారు.

బిజెపి తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టండి

బిజెపి నేతలు సన్నాసులు అని వారు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ప్రజలు తిప్పి కొట్టాలని సత్యవతి రాథోడ్ అన్నారు.ప్రగతిభవన్‌ను గోడలు బద్దలు కొడతామని బిజెపి అధికారంలోకి వస్తే బీఆర్ఎస్ నేతలను జైలుకు పంపుతామంటూ చేస్తున్న అవాక్కులు, తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దన్నారు. రాజకీయ లబ్ది కోసం పబ్బం గడుపుకునేందుకు బిజెపి నేతలుతప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. తెలంగాణలో ధాన్యానికి కింటాకు 2,000 రూపాయలు ఇస్తుండగా బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో కేవలం 1,100 రూపాయలు మాత్రమే ఇస్తున్నారని గుర్తు చేశారు. ఖమ్మం టిఆర్ఎస్ సక్సెస్ దేశ భవిష్యత్తుకు పునాది అని మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు.

చారిత్రాత్మకం బీఆర్ఎస్ సభ : నూకల నరేష్ రెడ్డి


ఖమ్మంలో నిర్వహించనున్న బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ భవిష్యత్తులో చారిత్రాత్మకంగా మిగిలిపోనుందని టిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల నరేష్ రెడ్డి అన్నారు. ఈ సభకు మానుకోట జిల్లా నుంచి 1,20,000 మంది తరలిస్తున్నట్లు తెలిపారు. నాయకులు కార్యకర్తలను సన్నద్ధం చేసి సభకు తరలించాలని కోరారు. ఈ సభకు జన తరలింపు కోసం మహబూబాబాద్ నియోజకవర్గం ఇన్చార్జిగా మంత్రి సత్యవతి రాథోడ్‌తో పాటు తాను కూడా ఉంటామని తెలిపారు. డోర్నకల్ నియోజకవర్గానికి ఎంపీ కవిత, మంత్ర ఎర్రబెల్లి దయాకర్ రావు ఇన్చార్జిగా ఉంటారని తెలిపారు. అలాగే మహబూబాబాద్ మండలానికి ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, గూడూరు మండలానికి మాజీ ఎంపీ అజ్మీర్ సీతారాం నాయక్, నెల్లికుదురుకు సమ్మరావు, కేసముంద్రానికి నాగుర్ల వెంకటేశ్వర్లు ఇన్చార్జిగా ఉంటారని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో పరకాల శ్రీనివాస్ రెడ్డి గద్దె రవి, బీరవెల్లి భరత్ కుమార్‌రెడ్డి, జెడ్పీటీసీలు గుగులోతు సుచిత్ర శ్రీనివాసరెడ్డి, రావుల శ్రీనాథ్ రెడ్డి, ఎంపీపీలు ఎర్రబెల్లి మాధవి, టిఆర్ఎస్ నాయకులు పరిపాటి వెంకటరెడ్డి, యాకూబ్ రెడ్డి, యాళ్ల మురళీధర్ రెడ్డి, మారినేని రఘు, గోగుల రాజు, బాలు నాయక్, గంగాధర్ పాల్గొన్నారు.

కన్నుల పండువగా గోదా రంగనాథుల కళ్యాణం

ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి ఎర్రబెల్లి

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు పట్టణంలోని 10వ వార్డులోని జలగం బజార్‌లో శనివారం గోదా రంగనాథుల కళ్యాణం కన్నుల పండువగా జరిగింది. ముఖ్యఅతిథిగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన గోదా రంగనాథుల కళ్యాణానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై తిలకించారు. వైష్ణవ సాంప్రదాయం ప్రకారం అర్చకులు కళ్యాణ తంతు నిర్వహించారు. గోదాదేవి తిరుప్పావై వ్రతం పాటించి రంగనాథుని భర్తగా పొందిన రోజును భోగిగా పిలుస్తున్నారని పండితులు ప్రవచించారు. దేవుని భర్తగా పొందడం వల్ల భోగభాగ్యాలు సిద్ధిస్తాయని భోగి అని పేరు వచ్చిందని అర్చకులు పేర్కొన్నారు.వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ సాంప్రదాయబద్ధంగా గోదాదేవి కళ్యాణ మహోత్సవం సాగింది. చివరగా భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జీనుగా సురేందర్ రెడ్డి, బిఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షుడు రామిని శ్రీనివాస్, స్థానిక వార్డు కౌన్సిలర్ దొంగరి రేవతి శంకర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎన్నమనేని శ్రీనివాసరావు, కౌన్సిలర్లు కొలుపుల శంకర్,నర్కుటి గజానంద్, పేర్ల జంపన్న, మాజీ ఎంపీటీసీ మంగళపల్లి ఆశయ్య, గౌడ సంఘం అధ్యక్షుడు జలగం స్వామి గౌడ్, ఇమ్మడి రాంబాబు, మోహన్ రెడ్డి, రఘుపతి, అల్లం కోటయ్య, తోట అశోక్, దుర్గరాజు వెంకట రామారావు గుమ్మడవెల్లి జగదీశ్వర్, రమేష్, కె.యాదగిరి, ప్రధాన అర్చకులు అల్లహరి శ్యాం సుందర్, అర్చకులు లచ్చన్న, రాము, రాజేష్, ఫణిందర్ పాల్గొన్నారు.




వందేభారత్ రైలుకు మహబూబాబాద్‌లో హాల్టింగ్ ఇవ్వాలి

జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శాంతం రామరాజు కేంద్ర రైల్వేశాఖ మంత్రికి లేఖ

నవతెలంగాణ-మహబూబాబాద్

వందేభారత్ రైలుకు మహబూబాబాద్ రైల్వే స్టేషన్లో హాల్టింగ్ ఇవ్వాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌కు లేఖ రాశారు. శనివారం విలేకరులతో మాట్లాడారు.దక్షిణమధ్య రైల్వేలో హైదరాబాద్ విజయవాడ మార్గంలో అతిముఖ్యమైన రైల్వేస్టేషన్‌గా మహబూబాబాద్ గుర్తింపు పొందిందని అన్నారు. ప్రయాణీకుల రద్దీపరంగానే కాకుండా వరంగల్ తర్వాత ఖమ్మం రైల్వే స్టేషన్‌కు సరిసమానంగా ఆదాయాన్ని సమకూరుస్తున్న స్టేషన్‌గా మహబూబాబాద్ నిలుస్తుందన్నారు. కాబట్టి ఈనెల పదిహేనో తేదీన హైద్రాబాద్ విజయవాడ మార్గంలో భారత ప్రధాని మోదీ చేతులమీదుగా ప్రారంభిస్తున్న వందేభారత్ రైలును మహబూబాబాద్ రైల్వేస్టేషన్లో ఆపాలని విజ్ఞప్తి చేశారు. మహబూబాబాద్ పట్టణం జిల్లా కేంద్రంగా, పార్లమెంట్ నియోజకవర్గ కేంద్రంగా నిత్యం వేలాది మంది జనంతో, లక్షకు పైగా జనాభాతో అత్యంత రద్దీ ప్రాంతంగా ఉందన్నారు. మహబూబాబాద్ కేంద్రంగా విద్య, వైద్యం, వ్యాపార, ఉద్యోగ నిమిత్తమై దేశంలోని వివిధ ప్రాంతాలకు రైళ్లద్వారానే ప్రయాణిస్తున్నారన్నారు.ఇల్లందు,భద్రాచలం, కొత్తగూడెం ప్రజలు కూడా మహబూబాబాద్ రైల్వే స్టేషన్ మీదుగానే రాకపోకలు సాగిస్తున్నారన్నారు. వందేభారత్ రైలుతో పాటు ఈమార్గంలో ప్రయాణిస్తున్న మరికొన్ని ఎక్స్ ప్రెస్‌రైళ్లను ఆపి ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని గుర్తుచేశారు.అదేవిధంగా జనరల్ భోగీల సంఖ్యను పెంచాలన్నారు. ముఖ్యంగా హైదరాబాద్ నుండి మధిర వరకు ఈప్రాంత ప్రజలకు లబ్ది చేకూరేలా రైలును నడపాలన్నారు. హైదరాబాద్‌లో ఎక్కినా సీటు దొరకక, హైదరాబాద్ వెళ్లాల్సిన రైళ్లలో సీటు దొరకక సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మరికొన్ని రైళ్ల హాల్టింగ్ ద్వారా మహబూబాబాద్ పర్యాటక కేంద్రంగా కూడా అభివృద్ధి చెందుతుందన్నారు.అందుకే ఈ ప్రాంతంలో ప్రజల ప్రయాణానికి అనువుగా అదనపు రైళ్ల హాల్టింగ్‌తో పాటు మహబూబాబాద్ రైల్వేస్టేషన్లో మరిన్ని మౌలిక వసతుల కల్పనకు కేంద్ర రైల్వేశాఖ పచ్చజెండా ఊపాలని కేంద్ర రైల్వేశాఖ మంత్రికి స్పీడ్ పోస్ట్ ద్వారా లేఖలో పేర్కొన్నట్లు తెలిపారు.





గొప్పమానవతావాది సీఎం కేసీఆర్

బీఆర్ఎస్ నాయకులు కిరణ్‌కుమార్

నవతెలంగాణ-నర్మెట్ట

రాజకీయాలు చేయడమే కాదు. పార్టీలకతీతంగా ఆపద సమయంలో అక్కున చేర్చుకొని ఆదుకునే గొప్ప మనసున్న వ్యక్తి సీఎం కేసీఆర్ అని బీఆర్ఎస్ నాయకులు నాగపురి కిరణ్ కుమార్ అన్నారు. శనివారం జనగామ నియోజకవర్గం నర్మెట్ట మండలం మచ్చుపాడు గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్, గ్రామ సర్పంచ్‌గా సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న గొల్లపల్లి కుమారస్వామి అనారోగ్యంతో వైద్యానికి ఖర్చులు కాగా, ఈ విషయం బీఆర్ఎస్ నాయకులు నాగపూర్ కిరణ్ కుమార్ దృష్టికి రాగా, ప్రత్యేక చొరవతో 1,75,000 సీఎంఆర్ఎఫ్‌ను మంజూరు చేయించి కుమారస్వామికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు నాగపురి కిరణ్ కుమార్ మాట్లాడుతూ పార్టీలకతీతంగా రైతుబంధు, రైతు బీమా, కళ్యాణ లక్ష్మి, పెన్షన్లు ఇంకా అనేక సంక్షేమ ఫలాలను, వైద్యానికి ఆర్థిక భరోసా కల్పిస్తున్న సీఎంఆర్ఎఫ్, ఎల్‌ఓసిలను ఇస్తున్న గొప్పమానవతావాది సీఎం కేసీఆర్‌అని కొనియాడారు. సీఎంఆర్ఎఫ్ చెక్కు మంజూరు చేయించిన నాగపూర్ కిరణ్ కుమార్‌కి, సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాముని శివరాజ్, ఉప సర్పంచ్ కొంపల్లి రాజు, గొల్లపల్లి మురళి, గుండేటి పర్వతాలు, జి.వెంకట రత్నం గుండేటి రాజశేఖర్, నాగపురి రాజు ,గొల్లపల్లి అంజయ్య,మామిడాల వెంకటయ్య, గొల్లపల్లి రాజు, చందర్, నాగపురి బాలరాజు రాజు, ఉదయ్ కుమార్ రాజు, మధు, సాయి,హేమంత్ కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

గొల్ల కురుమల హక్కులకై సమిష్టిగా ఉద్యమించాలి

తొర్రూరు ఏఎంసి వైస్ చైర్మన్ విజయ్ యాదవ్

నవతెలంగాణ-తొర్రూరు



గొల్ల కురుమల సమస్యలపై నిరంతరం సమిష్టిగా ఉద్యమించాలని తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కసరబోయిన విజయ్ యాదవ్ పిలుపునిచ్చారు. శనివారం తొర్రూరు రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో సంఘం జిల్లా నాయకులు బొమ్మనబోయిన వెంకన్న అధ్యక్షతన గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. అనంతరం మున్సిపల్ కౌన్సిలర్ కొలుపుల శంకర్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెవిటి సుధాకర్, పశు సంవర్ధక శాఖ అడిషనల్ డైరెక్టర్ భూసాని వెంకన్న, జిఎంపిఎస్ జిల్లా అధ్యక్షులు పయ్యావుల మల్లయ్యలతో కలిసి నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ అనంతరం మాట్లాడారు. గొల్ల కురుమలు రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాల్లో వెనుకబడి ఉన్నారని, దానిని అధిగమించి రాజకీయ పరంగా, ఆర్థిక పరంగా అభివృద్ధి సాధించాలన్నారు. గొల్ల కురుమల హక్కుల సాధనకై పార్టీలకు అతీతంగా అందరూ ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని, అలా పోరాడటం వల్ల ఐక్యత, చైతన్యం పెరుగుతుందని పునరుద్ఘాటించారు. ప్రభుత్వం గొర్రెల పంపిణీకి బదులుగా నగదు బదులు చేస్తానని హామీ ఇచ్చిందని, హామీ అమలులో కొంత జాప్యం జరుగుతోందని వెంటనే నగదు బదిలీ పథకాన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని, 50 సంవత్సరాలు నిండిన గొర్ల కాపరులకు 5 వేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గొల్ల కురుమ నిరుద్యోగా యువతకు దళిత బంధులాగా, ఆధునిక పద్ధతిలో గొర్రెల ఫామ్‌లో కొరకు 50 లక్షల రూపాయల రుణాలు ఇచ్చి ప్రభుత్వం ప్రోత్సహించాలని వారు అన్నారు. ప్రతి గ్రామానికి కమ్యూనిటీ హాలు ప్రభుత్వ నిర్మించి ఇవ్వాలని, ఈ పై డిమాండ్ల సాధన కోసం గొల్ల కురుమల అందరూ ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిఎంపిఎస్ జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్, ఉపాధ్యక్షులు కొమ్మనబోయిన యాకయ్య, జిల్లా నాయకులు ఎద్దు ఐలయ్య, సీనియర్ నాయకులు కసరబోయిన వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూసాని ఉప్పలయ్య, చేను రామకృష్ణ, మాటేడు సర్పంచ్ శోభబియాకయ్య, సిఐటియు నాయకులు జమ్ముల శ్రీను, ఎద్దు మల్లేష్, దేగ ఉదయ్, ఊడుగుల శ్రీను,బసన బోయిన మహేష్, మురళి, బొల్లు మురళి, హరీష్, బొల్లం నరేష్, ఏకాంబరం, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



సర్వాపూర్‌లో సంక్రాంతి ముగ్గుల సంబరాలు

నవతెలంగాణ-ములుగు

మండల పరిధిలోని మారుమూల గ్రామమైన సర్వాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని జగ్గన్నగూడెం, లాలాయగూడెం, ఎస్టి కాలనీ, బీసీ కాలనీలోని ప్రధాన దారుల ముందు ముగ్గుల పోటీ ఉత్సవ కమిటీ అధ్యక్షులు గుండెబోయిన శ్రీహరి గౌడ్, ఎండి జాఫర్ ఆధ్వర్యంలో శనివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. అన్ని గ్రామాలలో కలిపి 60 మంది మహిళలు ముగ్గుల పోటీలో ఉత్సాహంగా పాల్గొన్నారు.అందులో నలుగురికి ప్రథమ బహుమతులు బాగే అర్చన, గంప అహల్య, మంకిడి అనూష,పెనుక సుజాతలకుఇవ్వగా ద్వితీయ బహుమతి, తృతీయ బహుమతులు కూడా అందించారు. ఆ తర్వాత ముగ్గులు పోటీలో పాల్గొన్న 60మందికి టిఫిన్ బాక్సులు అందించారు.ఈ సందర్భంగా సర్వాపూర్ ఎంపిటిసి ఈక సరస్వతి మాట్లాడుతూ సంక్రాంతి సంబరాలను సంస్కృతులకు అద్దం పట్టే విధంగా ముగ్గుల రూపంలో వేయడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్వాపూర్ సర్పంచ్ దగట్ల జయమ్మ, ఉప సర్పంచ్ రాజు పంచాయతీ కార్యదర్శి పత్రి శ్రీధర్,ఈక కృష్ణ దబగట్ల రవి, షోషల్ వర్కర్ గుండెబోయిన రవిగౌడ్, అప్పాజీ ఐలయ్య, పంజాల తిరుపతిగౌడ్, దోబ శారద, తిరుపతి కృష్ణ, కుమారి మంకిడి సమ్మయ్య,ఈక కుమార్, పసుల శ్రీలత, గ్రామపంచాయతీ సిబ్బంది, సుజాత, స్వర్ణలత, విష్ణు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గోదాదేవి కల్యాణం

హాజరైన మాజీ సీబీఐ డైరెక్టర్ మన్నెం నాగేశ్వరరావు




నవతెలంగాణ-మంగపేట

నర్సాపురం బోరు శ్రీ సీతా రామాంజనేయస్వామి ఆలయంలో ధనుర్మాసం నెలాఖరును పురష్కరించుకొని గోదాదేవి రంగనాయకుల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కళ్యాణానికి గ్రామస్తుడు మాజీ సీబీఐ డైరెక్టర్ మన్నెం నాగేశ్వరరావు దంపతులు హాజరయ్యారు.కల్యాణానికి ముందు గ్రామస్తులు గోదాదేవి రంగనాయకుల ఉత్సవ విగ్రహాలతో పసుపు వస్త్రాలు ధరించిన మహిళలు నగర సంకీర్తన చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు సంకీర్తనలో పాల్గొని ఉత్సవ విగ్రహాలకు ఎదురేగి కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకుడు మధుసూదనాచారి ఆధ్వర్యంలో గోదాదేవి రంగనాయకుల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాలను వితరణ చేశారు. కమిటీ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

18న కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభం

మంత్రి సత్యవతి రాథోడ్‌కు ఆహ్వాన పత్రిక అందించిన డీఎంహెచ్‌వో

నవతెలంగాణ-ములుగు



ఈ నెల 18న తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు అధికారికంగా ప్రారంభం కాబోయే కంటి వెలుగు-2 ప్రోగ్రాం కొరకు, రాష్ట్ర గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ కు మహబూబాబాద్ క్యాంప్ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అల్లెం అప్పయ్య శనివారం మర్యాదపూర్వకంగా కలిసి కంటి వెలుగు ఆహ్వాన పత్రికను అందించారు.

హేమాచలంలో ప్రముఖుల పూజలు



నవతెలంగాణ-మంగపేట

శ్రీ హేమాచల లక్ష్మీనసింహస్వామిని శనివారం ములుగు ఎమ్మెల్యే సీతక్క, జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ పాటిల్ దంపతులు కుటుంబ సభ్యులతో దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, దేవాదాయ ధర్మదాయశాఖ అధికారులు ప్రముఖులకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి గర్భాలయంలో స్వామికి తిల తైలాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పురాణం ప్రత్యేకతలు స్వామి విశిష్టతను వివరించి ఆశీర్వచనం తీర్థప్రసాదాలు శేషవస్త్రాలు అందజేశారు.కార్యక్రమంలో ఏటూరునాగరం సీఐ రాజు, ఎస్సై తాహిర్ బాబా, అశోక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జయరాం రెడ్డి, పూజారి సమ్మయ్య, యర్రంగారి సురేష్‌లు పాల్గొన్నారు.

సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి



నవతెలంగాణ-గోవిందరావుపేట

మన సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిర్వహించుకునేది సంక్రాంతి పండగ అని చల్వాయి సర్పంచ్ ఈసం సమ్మయ్య అన్నారు. మండలంలోని చల్వాయి గ్రామంలో గల రామలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో భోగి, మకర సంక్రాంతి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శనివారం ముగ్గుల పోటీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్‌తో పాటు చలువాయి1 ఎంపీటీసీ గుండెబోయిన నాగలక్ష్మి, రామాలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యులు గూడూరు శ్రీనివాసరావు, పంగ రవీందర్, వాసం స్వామి, వాసం రాకేష్ పాల్గొన్నారు. ముగ్గుల పోటీల్లో పాల్గొన్న విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సర్పంచ్ సమ్మయ్య మాట్లాడుతూ భోగి, సంక్రాంతి పండుగలు అన్నదాతలకు ఎంతో ప్రత్యేకమైనవని అన్నారు. పంట ధాన్యాలు చేతికి వచ్చి డబ్బులు అందే తరుణంలో వచ్చే పండుగను ప్రజలు సంతోషంగా జరుపుకుంటున్నారని, ఇటువంటి పండగలను ప్రతిబింబించేలా ముగ్గుల పోటీల కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ముగ్గుల పండుగ సంక్రాంతికి మహిళలు ఎంతో ఓర్పుగా నేర్పుగా ముగ్గులను వేసి రంగులను అద్ది ముంగిళ్లను గొబ్బెమ్మలతో అలంకరించి వారి ప్రతిభను చాటుకుంటారన్నారు. వారిలో దాగి ఉన్న ప్రతిభ పాటవాలను వెలికి తీసేందుకు ముగ్గుల పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. కాగా ముగ్గుల పోటీలో న్యాయ నిర్ణేతలుగా కనుకుంట్ల జ్యోతి,గుండెబోయిన నాగలక్ష్మి వ్యవహరించగా బహుమతుల ప్రధాన జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మెరుగు రమేష్, కాసర్ల రాంబాబు, గింజిపల్లి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.


ఘనంగా గోదాదేవి రంగనాయకుల కళ్యాణం

నవతెలంగాణ-గోవిందరావుపేట



భోగి సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని గోవిందరాజస్వామి ఆలయంలో శనివారం గోదాదేవి రంగనాయకుల వివాహ వేడుకలను ఆలయ కమిటీ సభ్యులు అత్యంత వైభవంగా ఘనంగా జరిపించారు. గోదాదేవి రంగనాయకుల స్వాముల కళ్యాణం గోగినేని రంగారావు నాగమణి, అల్లంనేని బాబురావు, అరుణ దంపతులతో ఆలయ పూజారులు ఉదయ భాస్కర స్వామి, సాయి తేజ, శివశర్మలు కళ్యాణం అంగరంగ వైభవంగా చేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు ఆలయ కమిటీ వారు అందజేశారు. పూజారి ఉదయ భాస్కర స్వామి గోదాదేవి కథను అందరికీ వినిపించి కళ్యాణ తంతును ముగించారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక



సీఎం కేసీఆర్ సభకు భారీగా తరలిరావాలి

బీఆర్ఎస్ మండల ఇంచార్జి వంశీధర్ రెడ్డి

నవతెలంగాణ-పెద్దవంగర

ఖమ్మంలో 18న జరిగే సీఎం భారీ బహిరంగ సభకు పార్టీ శ్రేణులు భారీ ఎత్తున తరలిరావాలని బీఆర్ఎస్ మండల ఇంచార్జి, లింగాలగణపురం జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి, మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. శనివారం మండలంలోని పలు గ్రామాల్లో నిర్వహించిన సీఎం సభ జనసమీకరణలో వారు పాల్గొని మాట్లాడారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని అభివృద్ధి, సంక్షేమ పథకాలను రాష్ట్రంలో గడపగడపకు అందిస్తున్న ఘనత కేసీఆర్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు.



గ్రామీణ క్రీడా ప్రాంగణాన్ని ప్రారంభించిన సర్పంచ్

నవతెలంగాణ-తరిగొప్పుల

సంక్రాంతి పండుగ పురస్కరించుకుని మండల పరిధిలోని నర్సాపూర్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం పల్లె ప్రకృతి పనుల్లో భాగంగా నిర్మించబడిన గ్రామీణ క్రీడ ప్రాంగణాన్ని గ్రామ సర్పంచ్ బెల్లపు రాజు శనివారం ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులకు వాలీ బాల్‌కిట్‌ను విరాళంగా అందజేసారు. సంక్రాంతి పండగను పురస్కరించుకుని ప్రతీ యేట గ్రామంలో నిర్వహించే కబడ్డీ పోటీలలో భాగంగా ఈ యేడు గ్రామానికీ చెందిన భాషబోయిన కమలాకర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్రామీణ కబడ్డీ పోటీలు ప్రభుత్వము నిర్మించిన నూతన క్రీడ ప్రాంగణంలో గ్రామస్థుల సమక్షంలో సర్పంచ్ బెల్లపు రాజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మహేందర్, ఎంపీటీసీ తుపాకుల మంగ, టీఆరెఎస్ మండల అధ్యక్షుడు ఏనుగుల సమ్మయ్య, ఉపాధ్యక్షుడు నిదిగొండ ప్రభాకర్, అల్లిబిల్లి ప్రసాద్ కుమార్, బెల్లం సురేష్, టీఆరెఎస్ నాయకులు తుపాకుల సత్తయ్య, ఎర్రవెల్లి కిష్టయ్య, ప్రభాకర్, గుంటి బంతి, సింగూరు గట్టయ్య, ఎంగల గట్టయ్య, బషబోయిన వెంకటయ్య, బెల్లం అనిల్ గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి ముగ్గుల పోటీలు

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్



మండలంలోని నమిలిగొండ గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా శనివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈక్రమంలో మొదటి బహుమతిగా 3వేల116, రెండో బహుమతి 2వేల116, మూడో బహుమతి వెయ్యి 116, జ్ఞాపికను అందజేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ డ్యాగల ఉప్పలస్వామి, ఎంపీటీసీ పురుమాని రజాక్ యాదవ్, ఉప సర్పంచ్ చందు, పంచాయితీ కార్యదర్శి జేసుమణి, ఇంజనీర్ సాధన, వార్డు సభ్యులు శ్రీధర్, రాజు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.


ఆలేటి ఎల్లమ్మ జాతర పనుల పరిశీలన

నవతెలంగాణ-పాలకుర్తి



మండలంలోని బమ్మెర గ్రామ శివారులో కొలువై ఉన్న ఆలేటి ఎల్లమ్మ నేటి నుండి (ఆదివారం) ప్రారంభం కానున్న జాతర పనులను శనివారం ఎంపీపీ నల్ల నాగిరెడ్డి గ్రామస్తులతో కలిసి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటిఅసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఉత్సాహ కమిటీకి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల రైతు సమితి కన్వీనర్ వీరమాచినేని కాంతారావు, బమ్మెర గ్రామ సర్పంచ్ జలగం నాగభూషణం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, టిఆర్ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షుడు పాము శ్రీనివాస్, గాదుదల కర్ణాకర్ రెడ్డి, ఎడవల్లి కష్ణ, కత్తుల యాకయ్య, కమ్మగాని కుమారస్వామి, కర్ణాకర్ తదితరులు ఉన్నారు.

ముగ్గుల పోటీలు



నవతెలంగాణ-దేవరుప్పుల

నీర్మాలలో సంక్రాంతి పండుగ పురస్కరించుకుని ఎంపీటీసీ మేడ కళ్యాణి వారి ఆత్త, మామ,బావ గారి ఆధ్వర్యంలో మేడ సుశీల, కొమురయ్య,రవి గార్ల జ్ఞాపకార్థం ముగ్గుల పోటీలు శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా ముగ్గుల పోటీల్లో మొదటి బహుమతి 3016 రూపాయలు నగదును రజిత, ద్వితీయ బహుమతి,1516 రూపాయలు మేడ అశ్వినికి అందజేశారు.ఈ బహుమతులను బిఆర్ఎస్ నాయకుడు మేడ వెంకటేష్, సర్పంచ్ మల్లిపెద్ది శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎండి అన్వర్, పిఎసిఎస్ డైరెక్టర్ కొత్త జలంధర్ రెడ్డి,ఏఎంసి డైరెక్టర్ కుతాటి నరసింహులు,రైతు కోఆర్డినేటర్ కాసర్ల దయాకర్ రెడ్డి,టిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మేడ విద్యాసాగర్ మండల టిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు ఇంటి మల్లారెడ్డి,కొత్త చిత రంజన్ రెడ్డి,కాడబోయిన యాదగిరి,కారోబార్ మేడ దయాకర్ ఆర్ఎంపీ డాక్టర్ మహేష్ మేడబద్రి నక్క శ్రావణ్,మేడ రాం,దయాకర్ నల్ల మనోజ్,ప్రణయ్,ఎండి పాషా లతో పాటుగా గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉర్రూతలూగించిన సంస్కృతిక కార్యక్రమాలు

నవతెలంగాణ-గార్ల



రెడ్ స్టార్ యూత్ అధ్వర్యంలో రెడ్ స్టార్ బ్లడ్ డోనర్స్ క్లబ్ 3వ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం రాత్రి మండల కేంద్రం లో నిర్వహించిన రేలా రే రేల- సంసతిక కార్యక్రమాలు మండల ప్రజలను ఉర్రూతలూగించాయి. ఈ సాంస్కృతిక కార్యక్రమాలను ఉద్దేశించి జడ్పీటీసీ జాటోత్ ఝాన్సీ లక్ష్మీబాయి, సర్పంచ్ అజ్మీర బన్సీలాల్, ఎస్సై బానోత్ వెంకన్న లు మాట్లాడుతూ క్షణం తీరిక లేని నేటి ఉరుకుల పరుగుల జీవితాలతో సతమతమవుతున్న ప్రజలకు ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు మానసికోల్లాసాన్ని అందిస్తాయని చెప్పారు. టివి సీరియల్స్, స్మార్ట్ ఫోన్‌లు,కంప్యూటర్‌లతో కుస్తీలు పడుతున్న ప్రజలకు పల్లె జన పదాలు, విప్లవ గీతాలు,ప్రస్తుతం నడుస్తున్న ట్రేండ్ పాటలు, ఆటలతో ఆహ్లాదకరమైన వాతావరణంలో సుమారుగా మూడు గంటల పాటు వినోదాన్ని అందించారు.వివిధ గ్రామాల నుండి సాంసతిక కార్యక్రమాలను వీక్షించడానికి పెద్ద ఎత్తున మహిళలు,యువకులు తరలి వచ్చారు.ఈ సందర్భంగా జబర్దస్త్ రాజమౌళి, కళాకారులు కొమిరె వెంకన్న,బండ వెంకన్న, దప్పు శ్రీను, యుగేందర్,కోటి,భద్ర టిమ్ సభ్యుల అధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాలను రెడ్ స్టార్ బ్లడ్ డోనర్స్ క్లబ్ సభ్యులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రముఖులు తదితరులు హాజరై వీక్షించారు.

రాబోయే ఎన్నికల్లో బీజేపీదే అధికారం

బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కేఎస్ఆర్

నవతెలంగాణ-పెద్దవంగర



రాష్ట్రంలో త్వరలో జరగబోయే శాసనసభ ఎన్నికల్లో బీజేపీ అధికారం చేపట్టడం ఖాయమని జనగాం జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి కర్ర శ్రీనివాస్ రెడ్డి (కేఎస్ఆర్), మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాములు గౌడ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య నాయకులు సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. పాలకుర్తి నియోజకవర్గంలో బీజేపీ రోజు రోజుకు పుంజుకుంటుందని, పార్టీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కేసీఆర్ నియంత పాలన కొనసాగిస్తున్నాడని విమర్శించారు. బీఆర్ఎస్ పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతోందని, దాన్ని కప్పిపుచ్చుకునేందుకు బీజేపీపై, ప్రధాని నరేంద్ర మోడీపై బీఆర్ఎస్ నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేస్తూ రాజకీయ పబ్బం గడుపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసినా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడానికి కార్యకర్తలు క్షేత్రస్థాయిలో సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం పార్టీ శ్రేణులకు స్వీట్లు పంపిణీ చేసి, మండల ప్రజలకు భోగి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బొమ్మనబోయిన సుధాకర్, జిల్లా నాయకుడు తలారి సోమయ్య, సాయినీ ఝాన్సీ రవి, జలగం ఆనంద్, ఉడుత శ్యామ్, రవి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గోధారంగనాయక స్వామి కళ్యాణం







నవతెలంగాణ-నెల్లికుదురు

సంక్రాంతి పర్వదిన పురస్కరించుకొని మండలంలోని సంక్రాంతి మొదటి రోజైన భోగి పండుగ సందర్భంగా గోదా రంగనాయక స్వామి కళ్యాణాన్ని రంగ రంగ వైభవంగా నిర్వహించినట్లు ఆ గ్రామ సర్పంచ్ కొమ్ము అనిల్ తెలిపారు. మండలంలోని మదనతోర్తి నైనాల గ్రామాలలో గోదా రంగనాయక స్వామి కళ్యాణం వెంకటేశ్వర స్వామి కళ్యాణం శనివారం వేద పండితుడు నరసింహ చారిచే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ గ్రామ మాజీ సర్పంచ్ వలబోజు రాజ సులోచన వెంకటేశ్వర్లు రిటైర్డ్ ఫారెస్ట్ అధికారి కేశరాజు జగన్మోహన్ రాజు దంపతులు పాల్గొని కళ్యాణాన్ని నిర్వహించారు. అంతేకాక పండుగ పర్వదిన పురస్కరించుకొని వివిధ గ్రామాలలో రేకువ జామున లేచి భోగిమంటలు వేసి ఇంటి ముందు ముగ్గులు వేసి నవధాన్యాలు పోసి చిన్నపిల్లలకు భోగి పండ్లను పోసి పిండి వంటలు నిర్వహించుకొని ఆయా గ్రామాలను దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎర్రం శెట్టి పద్మా సీతారాములు మల్లయ్య వెంకన్న బిక్షం వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

వందలాదిగా తరలివచ్చిన భక్తజనం

కురవి : అశేష భక్త జన సమూహం నడుమ గోదాదేవి రంగనాథ స్వామి వార్ల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. మండలంలోని రాజోలు గ్రామంలో శ్రీ వరదరాజ స్వామి ఆలయంలో భోగి పర్వదినం పురస్కరించుకొని ప్రతి ఏటా అత్యంత వైభవంగా నిర్వహించునట్టి గోదా రంగనాథ స్వామి వార్ల వివాహం ఆలయ పాలక మండలి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య పూజారి వినీత్ మిశ్రా గోదా రంగనాదుల వివాహ విశిష్టతను భక్తులకు వివరించారు. వివాహనంతరం భక్తులకి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం స్వామి వారి ఊరేగింపు ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ కలకోట రాము మాట్లాడుతూ ఎంతో విశిష్టత, ఎన్నో ఏళ్ల చరిత్ర ఉన్న రాజోలు వరదరాజస్వామి దేవాలయంలో ఈ వివాహం ప్రతి ఏటా నిర్వహించడం తమ అదృష్టంగా భావిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ షేక్ మస్తాన్, ఉప సర్పంచ్ అంబటి అనూష, వార్డు సభ్యులు కేదాసు మాధవ రావు, ఆలయ కమిటీ సభ్యులు గుద్దేటి వెంకటరెడ్డి, ఉప్పలయ్య, చెవులవెంకన్న, నాగాచారి మేకల గంగాధర్, అంబటి విష్ణువర్ధన్, రాచగొల్ల సత్యం, గుంటక యాదగిరి, చెవుల వెంకన్న, నాళం వెంకన్న, కుర్మ దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

తొర్రూర్ రూరల్ : మండలంలోని హరిపిరాల గ్రామంలో శనివారం గోదా రంగనాథుల కళ్యాణం కన్నుల పండువగా జరిగింది. ముఖ్యఅతిథిగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన గోదా రంగనాదుల కళ్యాణానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై తిలకించారు. వైష్ణవ సాంప్రదాయం ప్రకారం అర్చకులు కళ్యాణ తంతు నిర్వహించారు. గోదాదేవి తిరుప్పావై వ్రతం పాటించి రంగనాథుని భర్తగా పొందిన రోజును భోగిగా పిలుస్తున్నారని పండితులు తెలిపారు.దేవుని భర్తగా పొందడం వల్ల భోగభాగ్యాల భోగి అని పేరు వచ్చిందని అర్చకులు తెలిపారు.వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ సాంప్రదాయ బద్ధంగా గోదాదేవి కళ్యాణ మహోత్సవం సాగింది. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రావుల మమత జగదీశ్వర్ రెడ్డి, ఉపసర్పంచ్ రాజు, యాదగిరి, ప్రధాన అర్చకులు అల్లహరి శ్యాంసుందర్, అర్చకులు లచ్చన్న, రాము, రాజేష్, ఫణిందర్ పాల్గొన్నారు.



క్రీడాకారులకు టీ షర్టుల పంపిణీ

నవతెలంగాణ-బయ్యారం

మండల పరిధిలోని రామచంద్రాపురం గ్రామపంచాయతీలో సంక్రాంతి సంబరాలలో భాగంగా ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆటల పోటీలకు 100 టీ షర్ట్‌లు(సుమారు 40,000 వేల రూపాయల ఖర్చుతో) సర్పంచ్ పోలెబోయిన వెంకటేశ్వర్లు అందజేయడం జరిగింది. అదే విధంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్య మూడు క్రికెట్ కిట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మద్దెల రామారావు, కల్తీ జితేందర్, బోయిన లింగయ్య, వార్డు మెంబర్ సూరబోయిన శ్రీను, నద్దునూరు లింగయ్య, తొట్టి అశోక్, మాజీ సర్పంచ్ నాగేష్, ఇర్ప బాలేశం, చింత నారాయణ, గ్రామ పెద్దలు, మహిళలు, యూత్ పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

కరాటే ఛాంపియన్‌షిప్‌లో తొర్రూరు విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-తొర్రూరు



నేషనల్ ఓపెన్ డబ్ల్యూఎఫ్ఎస్‌కేఓ సౌత్ ఇండియన్ కరాటే ఛాంపియన్షిప్ 2023 బెంగళూరులో జరిగిన పోటీల లో తొర్రూరుకు శ్రీధర్ కరాటే అకాడమీ చెందిన విద్యార్థులు ముగ్గురు విద్యార్థులు పాల్గొని విజయం సాధించారు. ఈ సందర్భంగా శనివారం స్థానిక యతి రాజారావు స్మారక చిల్డ్రన్స్ పార్కులో వాకర్స్ అసోసియేషన్ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎం.హరిప్రియ అండర్ 12 ఇయర్స్ బాలికల బ్లాక్ బెల్ట్ కటాస్ విభాగంలో బంగారు పతకం స్పారింగ్ విభాగంలో వెండి పతకం, శివతేజ అండర్ 12 ఇయర్స్ బాలుర విభాగంలో కటాస్ గోల్డ్ మెడల్, స్పారింగ్ సిల్వర్ మెడల్. జి వేదాంత్ మౌర్య అండర్ సెవెన్ ఇయర్స్ బాలుర విభాగంలో కటాస్ గోల్డ్ మెడల్ స్పారింగ్ గోల్డ్ మెడల్ సాధించారు.వీరిని వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వింజమూరి సుధాకర్, కార్యదర్శి రాయశెట్టి వెంకన్న, సలహాదారులు వల్లపు మహేష్, పెదగాని సోమయ్య, వైస్ ప్రెసిడెంట్ బాలాజీ, సోమ రాములు, సోమ నరసయ్య, కుమారస్వామి, వీరన్న, జలగం వెంకన్న, మధు కరాటే మాస్టర్ సోమ శ్రీధర్ విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని విజేతలను అభినందించినారు.

ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలి : సర్పంచ్

నవతెలంగాణ-పెద్దవంగర



సంక్రాంతి పండుగ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని వడ్డెకొత్తపల్లి సర్పంచ్ నెమరుగొమ్ముల ప్రవీణ్ రావు అన్నారు. శనివారం గ్రామంలోని తెలంగాణ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనపరిచిన మహిళలకు దాత నెమరుగొమ్ముల శైలరావు శ్రీనివాస్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముగ్గుల పోటీలు సంస్కృతికి, సాంప్రదాయాలకు ప్రతీక అన్నారు. ఈ పోటీలతో మహిళల్లో సజనాత్మకత పెరుగుతుందన్నారు. ముగ్గుల పోటీలు ఐక్యతకు, ఆప్యాయతకు నిదర్శనమన్నారు. సంక్రాంతి పండుగ ప్రకృతి పండుగ అని పేర్కొన్నారు. మానసిక వికాసానికి, శారీరక ఆరోగ్యానికి, ఏకాగ్రతకు ముగ్గుల పోటీలు ఎంతగానో దోహదపడుతాయన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీనివాస్, వార్డు సభ్యులు మల్లేష్, మల్లయ్య, కుమ్మరి రామ్మూర్తి, మాజీ ఎంపీటీసీ దంతాలపల్లి రవి, యూత్ అధ్యక్షుడు అధ్యక్షుడు కిరణ్ చారి, ఉపాధ్యక్షుడు మద్దెల స్వామి, ప్రధాన కార్యదర్శి వీరన్న, సభ్యులు, రమేష్, ఉపేందర్, రాకేష్, ఎమ్మార్పీఎస్ నాయకులు ఉపేందర్, వెంకటేశ్వర్లు, రమేష్, సందీప్ పాల్గొన్నారు.

కనులపండువగా భోగి వేడుకలు

నవతెలంగాణ-తాడ్వాయి

తెలుగు వారి పెద్ద పండుగ అయిన సంక్రాంతి సందర్భంగా తొలి పండుగ భోగిని శుక్రవారం మండల వ్యాప్తంగా ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు మండల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. మండల ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఏజెన్సీలో గిరిజనులు భక్తిశ్రద్ధలతో ఆచార సాంప్రదాయాల ప్రకారం మేడారం లోని సమ్మక్క- సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు వనదేవతలను దర్శించుకున్నారు. తెల్లవారుజామున నిద్రలేచి స్నానాల ఆచరించి, భోగి మంటలు వేశారు. చిన్న, పెద్ద అన్న తేడా లేకుండా అందరూ ఈ వేళలు వేడుకల్లో పాల్గొన్నారు. ప్రజలు దేవాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు.





విజేతలకు బహుమతులు అందజేత

నవతెలంగాణ-గార్ల

మహిళలలో దాగి ఉన్న సజనాత్మకతను వెలికి తీస్తూ సంక్రాంతి పండుగ సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయం అని ఎస్సై బానోత్ వెంకన్న, వైస్ ఎంపిపి కట్టెబోయిన శ్రీనివాస్, మహిళ సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు నాదెండ్ల పద్మలు అన్నారు.మండల పరిధిలోని రాంపురం గ్రామంలో సిపిఐ సీనియర్ నాయకులు ఎల్లంకి లక్ష్మీ నారాయణ జ్ఞాపకార్థం తెలంగాణ మహిళ సమాఖ్య అధ్వర్యంలో శనివారం ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హాజరై వారు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ రోజున ముగ్గుల పోటీలు నిర్వహించి మహిళల ను ప్రోత్సహించడం అభినందనీయమన్నారు.అనంతరం ముగ్గుల పోటీలలో ప్రథమ స్థానం పొందిన మునగాల నవ్య, ద్వితీయ బహుమతి రాసూరి శైలజ,తృతీయ బహుమతి పసులూరి లోహితలతో పాటు ముగ్గుల పోటీలలో పాల్గొన్న మహిళలకు కన్సోలేషన్ బహుమతులు అందజేశారు. వజ్రం, లలిత, ఉమా, రాజ్యం తదితరులు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి, సర్పంచ్‌జి.తారాబాయి,ఉపసర్పంచ్ యడపల్లి నవత, సిపిఐ మండల కార్యదర్శి జె.వెంకన్న, లోకేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

అనుమానాస్పదంగా బావిలో పడి ఒకరు మృతి

నవతెలంగాణ-గూడూరు

గూడూరు మండలంలోని తోట దస్రి తండాకు చెందిన లావుడియా బాలు 36 అనుమానాస్పదంగా బావిలో పడి మతి చెందిన సంఘటన చోటు చేసుకున్నట్లు ఎస్సై దిలీప్ తెలిపారు. బాలు భార్య జ్యోతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు వెల్లడించారు. శుక్రవారం ఉదయం 10 గంటల సమయంలో గూడూరులోని యూనియన్ బ్యాంకులు పని ఉందని చెప్పి వెళ్లిన బాలు రాత్రి 9 అయిన కూడా ఇంటికి తిరిగి రాకపోవడంతో భార్య గూడూరు పోలీస్‌లను ఆశ్రయించినట్లు పిటిషన్ ఇచ్చినట్లు తెలిపారు. బాలు తను కౌవులు చేసుకుంటున్న మొక్కజొన్న చేను వద్ద చెప్పులు బట్టలు ఉండడంతో బావిలో వెతుకులాడగా మృతదేహం లభ్యమైనట్లు పేర్కొన్నారు అనుమానాస్పదంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతుడికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. సంఘటన స్థలాన్ని గూడూరు ఎస్సై సతీష్ గౌడ్, మరో ఎస్ఐ దిలీప్, విద్యుత్ శాఖ ఏఈ ప్రణీత్, రెవిన్యూ సిబ్బంది పరిశీలించారు.

తాటిచెట్టు పై నుండి పడి గీత కార్మికుడు మృతి

నవతెలంగాణ-పాలకుర్తి

ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుండి పడి గీత కార్మికుడు మృతి చెందిన సంఘటన శనివారం మండలంలోని దర్దెపల్లిలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గిరగాని యాదగిరి (39) రోజు మాదిరిగానే తాటి చెట్టు ఎక్కి కల్లు గీస్తున్న క్రమంలో మోకుజారి కింద పడడంతో అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపారు. మృతుడికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. యాదగిరి మృతితో గ్రామంలో విషాదం నెలకొంది.

ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షునికి ఘనసన్మానం


నవతెలంగాణ-నెల్లికుదురు



కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు మేకల వీరన్న యాదవ్‌ను శాలవాతో ఘనంగా సత్కరించినట్లు ఆ పార్టీ ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు వరిపల్లి పూర్ణ చందర్ మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కుమ్మరి కుంట్ల మౌనేందర్, ఎంపీటీసీల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల గుట్టయ్య తెలిపారు. మండలంలోని నైనాల గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హయంలో ప్రతి ఒక్కరికి న్యాయం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సలుగు పూర్ణచందర్, ఎస్సీ సెల్ మండల నాయకుడు తూళ్ళ ప్రణయ్, మద్ది రాజేష్,హెచ్.మల్లేష్, కిషన్ హరికృష్ణ, యాకన్న జాటోత్ వీరన్న,కొమురయ్య వీరభద్రం, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులను సత్వరమే విడుదల చేయాలి

ఎస్టీయూ మండల అధ్యక్షులు మంచర్లట వీరభద్రం



నవతెలంగాణ-ములుగు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతి 6 నెలలకు ఒక సారి ఉపాధ్యాయులకు హక్కుగా విడుదల చేయవలసిన డిఏ, బకాయిల చెల్లింపులు ఉద్దేశ్య పూర్వకంగా ఇంకా ఇవ్వకుండా జాప్యం చేయడం సరికాదని రాష్ట్రోపాధ్యాయ సంఘం ఏటూరునాగారం మండల శాఖ అధ్యక్షులు మంచర్లట వీరభద్రం అన్నారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ ఇప్పటికీ నాలుగు డిఏ బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ,ఉద్యోగులకు చెల్లించాల్సి ఉన్నదని అన్నారు. అదేవిధంగా ఉపాధ్యాయులకు జరగాల్సిన బదిలీలు 5 సంవత్సరాలుగా, పదోన్నతులు గత 8 సంవత్సరాలుగా నిర్వహించక పోవడం అనేది విద్యా రంగం పై రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణికి నిదర్శనమన్నారు.ప్రభుత్వం వెంటనే డిఏ బకాయిలను విడుదల చేసి, ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతులు తక్షణమే చేపట్టాలని డిమాండ్ చేశారు. దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల మెడికల్ సరెండర్, జీపియఫ్ తదితర పెండింగ్ బిల్లులను సత్వరమే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

నిషేధిత మాంజా, దారం విక్రయాలు జరిపితే చర్యలు

నవతెలంగాణ-గార్ల

సంక్రాంతి పండుగ సందర్భంగా సరదాగా చిన్న పిల్లలు గాలి పటాలు ఎగుర వేసే సంస్కృతి ఉందని ఈ క్రమంలో నిషేధిత మాంజా దారం విక్రయాలు జరిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై బానోత్ వెంకన్న హెచ్చరించారు. శనివారం పట్టణంలో పలు షాపులలో మాంజాదారం విక్రయాల పై ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారులు ఎగురవేసే గాలి పటాలు ఎగరవేసే మాంజాదారం వలన ప్రాణాలకు ప్రమాదం పొంచి ఉందని అన్నారు.మనుషులు, పక్షులకు సైతం ప్రాణ గండంగా మారిన చైనా మాంజా దారం చూడటానికి సన్నగా ఉన్న ఈ దారం వలన ప్రమాదాలు పొంచి ఉన్నాయని, వీటిని అమ్మ వద్దని వ్యాపారస్తులకు సూచించారు. ఈ తనిఖీలలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

మంత్రి సత్యవతిని కలిసిన బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ-గూడూరు

మహబూబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 18తేదీన జరిగే ఖమ్మం బహిరంగ సభకు జన సమీకరణ కోసం ఏర్పాటు చేసిన సమావేశంలో శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు సత్యవతి రాథోడ్‌ను గూడూరు మండల బీఆర్ఎస్ నాయకులు కలిశారు. గూడూరు మండలం నుండి భారీగా కార్యకర్తలను మీటింగ్ భారీగా తరలిస్తామని ఇంచార్జ్ నూకల నరేష్ రెడ్డి హామీ ఇచ్చారు. గూడూరు మండల, రాష్ట్ర నాయకులు బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి, గూడూరు మండల నాయకులు జడ్పిటిసి జీ.సుచిత్ర, వైస్ ఎంపీపీ ఆరే వీరన్న జిల్లా నాయకులు బీరవెల్లి వేణుగోపాల్ రెడ్డి, ఎంపిటిసి బోడ కిషన్, వర్కింగ్ ప్రెసిడెంట్ సంపత్ రావు, గూడూరు మండల ప్రధాన కార్యదర్శి నూకల సురేందర్, టౌన్ ప్రెసిడెంట్ వెంకన్న కటార్ సింగ్, పెసరి శివా, ఎంపిటిసి ప్రసన్న రమేష్, అయోధ్య పురం సర్పంచ్ తులసి రామ్ నాయక్, కోఆప్షన్ సభ్యుడు రహీంలు తదితరులు పాల్గొన్నారు.

మృతి చెందిన కుటుంబానికి మంత్రి పరామర్శ



నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని ఎర్రబెల్లి గూడెం గ్రామంలో ఇటీవల మృతి చెందిన పొనుగోడు తిరుమలరావు కుటుంబాన్ని మంత్రి దయాకర్ రావు పరామర్శించారు. శనివారం ఎర్రబెల్లిగూడెం గ్రామంలో మృతి చెందిన తిరుమలరావు చిత్ర పటానికి ఆ గ్రామ సర్పంచ్ బొమ్మెర అశోక్ గౌడ్‌తో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మృతి చెందిన కుటుంబానికి అండగా ఉంటానని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ సర్పంచ్ బొమ్మరి అశోక్ గౌడ్, వార్డు సభ్యుడు గాదే కుమార్, గ్రామ శాఖ అధ్యక్షుడు భూముల శ్రీనివాస్ పాల్గొన్నారు.

తల్లి మందలించిందని కొడుకు ఆత్మహత్య

నవతెలంగాణ-దంతాలపల్లి

మండలంలోని పెద్ద ముప్పారం గ్రామానికి చెందిన ధర్మారపు ప్రసాద్ కుమారుడు శ్యామ్ తల్లి మందలించగా కలుపు మందు తాగి చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందినట్లు ఎస్సై కే.జగదీష్ తెలిపారు. పెద్ద ముప్పారం గ్రామానికి చెందిన శ్యామ్ మరిపెడలోని సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాలలో 5 వ తరగతి చదువుతున్న శ్యామ్ డిసెంబర్ 16వ తేదీన స్కూల్ నుంచి తప్పించుకొని ఇంటికి రాగా ఎందుకు తప్పించుకొచ్చావు అని తల్లి మందలించడంతో క్షణికావేశంతో గడ్డి మందుతాగగా చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజిఎం, అనంతరం హైదరాబాదులో గాంధీ హాస్పిటల్‌కి తరలించి చికిత్స అందిస్తుండగా శుక్రవారం రాత్రి శ్యామ్ చనిపోయినట్లు ఎస్సై కే.జగదీష్ తెలిపారు. తండ్రి ప్రసాద్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

పాత్రపురంలో దుస్తుల పంపిణీ

నవతెలంగాణ-వెంకటాపురం

మండల పరిధిలోని పాత్రపురం పంచాయితీలో 300 మంది పేదలకు పీఏసీఎస్ అధ్యక్షులు చిడెం మోహనరావు చేతుల మీదుగా శనివారం బట్టలు పంపిణీ చేశారు.అనంతరం మోహనరావు మాట్లాడుతూ వైస్ ఎంపీపీ సయ్యద్ హుస్సేన్ సోదరుడు కరీం జ్ఞాపకార్థం తన సొంత గ్రామమైన పాత్రపురంలో నిరుపేదలకు బట్టలు పంపిణీ చేశారు.సంక్రాంతి పండుగ సందర్భంగా నిరుపేదకు చీరెలు, దుప్పట్లు, దుస్తులు పంపిణీ చేయడంతో సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాత్రపురం సర్పంచ్ కృష్ణారావు, ఎంపీటీసీలు కొండపర్తి సీతాదేవి, గర్లపాటి రవి, నాయకులు సాంబశివ రావు,పాత్రపురం గ్రామస్తులు పాల్గొన్నారు.



ఆపదలో ఉన్న వారికి అండగా అమ్మ చారిటబుల్ ట్రస్ట్

నవతెలంగాణ-పాలకుర్తి

ఆపదలో ఉన్నవారికి అండగా అమ్మా ట్రస్ట్ అండగా నిలబడుతుందని ట్రస్ట్ చైర్మన్ ఎత్తిపతి శ్రీకాంత్ అన్నారు. శనివారం మండల కేంద్రానికి చెందిన కుశంగుల పద్మ అనారోగ్యంతో బాధపడుతూ ఆపన్నహస్తం కోసం ఎదురుచూస్తున్న విషయాన్ని తెలుసుకున్న అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు .దాత బత్తిని దేవేందర్ కూతురు శ్రీవర్శిని పుట్టినరోజు సందర్భంగా 25 కేజీల బియ్యం,నిత్యావసర వస్తువులు అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ప్రతినిధులు మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడానికి ముందుకు వస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి జీడి హరీష్, బీజేపీ పట్టణ అధ్యక్షులు, దుంపల సంపత్, పెనుగొండ సోమేశ్వర్, కుశంగుల శ్రీకాంత్ పాల్గొన్నారు.



సంక్రాంతి సంబరాలు... మానుకోటలో వెల్లివిరిసిన ఆనందాలు...







నవతెలంగాణ-మహబూబాబాద్

భోగిమంటలు... భోగభాగ్యాలు... బొమ్మల కొలువులు... బంతిపూలు... బొమ్మలాటలు... రంగవల్లులు... గొబ్బెమ్మలు... గాలిపటాలు... గంగిరెద్దులు.. ముగ్గుల పోటీలు.... మురిపించే ఆటలు... రంగదాసులు... రాగయుక్త గీతాలు... పిండి పూలు... పిండి వంటలు... నవధాన్యాలు... నూతన వస్త్రాలు... నోరూరించే వంటకాలు... నవ్వులాటలు... చెరుకు గడలు... పాల పొంగలి... పరమాన్నాలు ... చక్రాలాంటి సకినాలు... నోరూరించే అరిసెలు... బంతిపూల తోరణాలు... బహు చక్కని భోజనాలు... బొమ్మల కొలువులు... ముగ్గుల పోటీల బహుమతులు... మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా సంక్రాంతి సంబరాలు పండుగ ఘనంగా నిర్వహించారు. ప్రజలు సూర్యోదయం కంటే ముందే నిద్రలేచారు చన్నీటి స్నానాల తో జలకాలాటలు లాటలు పూర్తి చేసుకున్నారు. సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశంచడం మూలంగా వచ్చే మకర సంక్రాంతిని ప్రజలు ఘనంగా నిర్వహిస్తున్నారు. తెలంగాణ సంస్కృతి ప్రకారం దక్షిణాన కాలం పూర్తి అయి ఉత్తరాయణ పుణ్య కాలం ప్రారంభమయ్యే సమయం ఇది. పల్లెల్లో రైతులకు పంటలు ఇంటికి వచ్చే సమయం ఇది అన్ని పంటల కాసులతో సిరిసంపలు కురిసే పండుగ ఇది కొత్త అల్లుళ్లను పిలిచి సత్కరించే పండుగ ఇది. ఆటపాటలు ఆనందోత్సాహాల మధ్య నిర్వహించే పండుగ ఇది. పల్లెల్లో ముగ్గుల పోటీలు ఆటల పోటీలు నిర్వహించారు. పోటీలలో గెలిచిన వారికి బహుమతులు పంచారు. భోగిమంటలలో ఇంట్లోని పాత సామాన్లు వేసి చలిగాచుకున్నారు. రంగురంగుల రంగవల్లుల్లో ముగ్గులు వేసి గృహాలను అలంకరించుకున్నారు. బంతిపూల తోరణాలతో మంగిన్లు కళకళలాడాయి మామిడి తోరణాలతో మంగిళ్లు మురిచి పోయాయి. అయ్యప్ప నామ గోషతో దేవాలయాలు మారుమోగాయి. రంగురంగుల బొమ్మలతో బొమ్మల కొలువలు పెట్టి అలంకరించి సంతోషంగా చూసుకున్నారు.ఇరుగుపొరుగు వారితో మహిళలు ఆనందాలు పంచుకున్నారు. పిండివంటలను పరస్పరం మార్చుకొని ఆనందం పొందారు. సంక్రాంతి శుభాకాంక్షలతో వెలసిన బ్యానర్లు, తోరణాలు ఫ్లెక్సీలు ప్రత్యేక ఆకరణగా నిలిచాయి సంక్రాంతి శుభాకాంక్షలుతో సెల్ఫోన్ వాట్సాప్‌లో ఫుల్‌ఫుల్ అయ్యాయి. రంగురంగుల గాలిపటాలు ఎగరేస్తూ చిన్నారులు గంతులు వేశారు ప్రభుత్వం పాఠశాలకు సెలవులు ప్రకటించడంతో పిల్లలు ఉత్సాహంగా ఆటలు, పాటలు పాడుకున్నారు. అయ్యప్ప మాలధార భక్తులు మండలం పూర్తిచేసుకుని అయ్యప్ప దర్శనం కోసం తరలి వెళ్లారు.

హిందువుల సంప్రదాయ బద్ధమైన సంక్రాంతిలో ఇతర సామాజిక వర్గాల మహిళలు పాల్గొని ముగ్గులు వేసి బహుమతులు కూడా పొందారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పెద్ద పండుగ అయిన సంక్రాంతిని తెలంగాణ ప్రజలు కూడా ఆనంద ఉత్సవాల మధ్య జరుపుకున్నారు. సంక్రాంతి పండుగ భోగి పండ్ల పండుగ భోగి భాగ్యాలు తేవాలని, సిరిసంపదలు కురవాలని, ప్రజలు సంతోషంగా గడిపారు. తొలిరోజు భోగి పండుగను మానుకోట ప్రజలు ఘనంగా నిర్వహించారు.

చావు సమస్యకు పరిష్కారం కాదు

మేధావులే అవమానాలను భరించారు-పాలకుల మత్తు నుండి గిరిజనులు బయటకు రావాలి

ప్రొఫెసర్ చింతకింది కాశీం

నవతెలంగాణ-పాలకుర్తి



చావు సమస్యకు పరిష్కారం కాదని, తొందరపాటు నిర్ణయాలతో కుటుంబాన్ని వీధిన పడేయరాదని, అవమానాలను ఎదిరించి ధైర్యంగా జీవించినప్పుడే చావు తన దరికి చేరదని ప్రొఫెసర్ చింతకింది కాశీం అన్నారు. శనివారం మండలంలోని పెద్దతండ (కె) పంచాయితీలో హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ లావుడియా భాస్కర్ అధ్యక్షతన జరిగిన విద్యా ఉద్యోగ సామాజిక బాధ్యత అవగాహన కార్యక్రమానికి స్టేషన్ ఘన్పూర్ తహసిల్దార్ లావుడియా పూల్ సింగ్ చౌహాన్, సీఐ బానోతు కసిరాం నాయక్, ఎస్సై తాళ్ల శ్రీకాంత్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. సందర్భంగా ప్రొఫెసర్ కాశీం మాట్లాడుతూ ఆర్థిక అసమానలతో అవమానాలు భరించలేక రాష్ట్రంలో లక్షలాదిమంది మృతి చెందారని తెలిపారు. మత్తు పానీయాలకు బానిసై ఆర్థికంగా చితికి పోయి చిన్నారులకు దూరమైన కుటుంబాలు ప్రభుత్వ లెక్కల ప్రకారం ఎనిమిది లక్షలు ఉన్నాయని తెలిపారు. అనధికారికంగా మరో ఎనిమిది లక్షలు ఉంటాయని, చావు ఆర్థిక అసమానతలను ఎదిరించేందుకు ప్రతి ఒక్కరికి విద్య అవసరమన్నారు. భారత రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చదువుల తల్లి సావిత్రిబాయి పూలే అనేక అవమానాలు ఎదుర్కొన్నారని వివరించారు. చదువుకునే దశలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అనేక అవమానాలు ఎదుర్కొంటూనే విద్యాబుద్ధులు నేర్చుకున్నాడని, చివరకు అవమానాలు ఎదుర్కొన్న బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రచించాడని తెలిపారు. అవమానాలు ఎదుర్కొన్న మేధావుల స్ఫూర్తితో సేవాలాల్ మహారాజ్ ఆశయ సాధనతో గిరిజనులు ముందుకు సాగాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో 35 నుండి 40 లక్షల మంది జనాభా కలిగిన గిరిజనులు రాజ్యాధికారానికి దూరంగా ఉన్నారని, రాజ్యాధికారం కోసం గిరిజనులు ఐక్యం కావలసిన సమయం ఆసన్నమైందని అన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం రిజర్వేషన్ ఫలాలను కల్పించిందని, అట్టి రిజర్వేషన్ ఫలాలను పొందుచున్నామని తెలిపారు. మరో 20 సంవత్సరాల నాటికి గిరిజనులు ఈ రాష్ట్రాన్ని పాలించే అవకాశం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పాలకులు పథకాల పేరుతో దళిత గిరిజనులను బహుజనులను జో కొడుతున్నారని రాజ్యాధికారానికి దూరంగా ఉండేందుకు అనేక ఆశలు చూపుతున్నారని తెలిపారు. పథకాల పేరుతో పాలకుల మోసాన్ని పసిగట్టి దళిత గిరిజనులు బహుజన వర్గాలు బయటికి రావాలని పిలుపు నిచ్చారు. రాష్ట్రంలో 90 శాతం ఉన్న దళిత గిరిజనులతో పాటు బహుజనుల పై అగ్రవర్ణాలే పెత్తనం చెలాయిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.సాంకేతికంగా అభివృద్ధి చెందుతున్న ప్రస్తుత తరుణంలో ఆర్థిక అసమానలతో పేద కుటుంబాలు మృతి చెందడం బాధాకరమన్నారు. ఇటీవలే కాలంలో పెద్దతండకే గ్రామానికి చెందిన బానోతు మురళి స్వర్ణాలు మృతి చెంది చిన్నారులను అనాథలుగా మిగిల్చడం పట్ల ఆయన విచారం వ్యక్తం చేశారు. ఆ కుటుంబాన్ని ఆదుకునేందుకు యువకులు ముందుకు రావడం అభినందనీయమన్నారు. మురళి స్వర్ణ కుటుంబానికి దాతలు 1,70,000 అందించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అనాథలుగా ఉన్న ముగ్గురు విద్యార్థుల్లో ఒకరిని దత్తత తీసుకుంటానని డాక్టర్ రవిరాథోడ్ అన్నారు. గ్రామస్థాయిలో పరిష్కారమయ్యే సమస్యలను పెద్దమనుషులు జటిలం చేస్తూ ఆర్థికంగా నష్టం చేసే విధంగా ప్రవర్తిస్తున్నారని పెద్దమనుషులు వారి విధానాలను మార్చుకోవాలని పాలకుర్తి ఎస్సై తాళ్ల శ్రీకాంత్ సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లావుడియా శాంతమ్మ, డాక్టర్ నరేందర్ పవర్, డాక్టర్ రాజారామ్ నాయక్, ఎంపీటీసీ లావుడియా లలిత, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ లావుడియా దేవా నాయక్, మాజీ సర్పంచ్ లావుడియా మల్లు నాయక్, హెల్పింగ్ హాండ్స్ బాధ్యులు లావుడియా శ్రీను నాయక్, బాదావత్ ప్రవీణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నూతన మండల కార్యవర్గ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-తొర్రూరు



మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ తోర్రూర్ మండలం నూతన కమిటీని శనివారం స్థానిక సంఘం కార్యాలయంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పూర్వ అధ్యక్షుడు ఎండీ మాలిక్ ఆధ్వర్యంలో జరిగిన సంఘం మండల సర్వసభ్య సమావేశంలో వ్యవస్థాపక అధ్యక్షుడు సిరికొండ విక్రమ్ కుమార్ సభ్యుల ఏకాభిప్రాయంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా కాసోజు సాయినాథ్ చారి, ప్రధాన కార్యదర్శిగా కోటగిరి సంతోష్ గౌడ్, కోశాధికారిగా ఎండీ షరీఫ్‌లతో పాటు కార్యవర్గం, గౌరవ సలహాదారులు అబ్బనపురి పూర్ణాచారి, కొత్త వెంకట్‌రెడ్డిలు ఎన్నికయ్యారు. నూతన అధ్యక్షులు సాయినాథ్ మాట్లాడుతూ సంఘ సభ్యులు, పూర్వ కమిటీ సహాయ సహకారాలతో విస్తృత సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

బీజేపీ ప్రభుత్వాన్ని గద్దెదించుదాం : మండల ఇంచార్జీ సమ్మారావు

నవతెలంగాణ-నెల్లికుదురు



పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను పెంచిన బిజెపి మోడీ ప్రభుత్వాన్ని గద్దెదించుదామని బహిరంగ సభ మండల ఇన్చార్జి సాంబారి సుబ్బారావు, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పరుపాటి వెంకటరెడ్డి ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి నవీన్ రావు, జడ్పిటిసి మేకపోతుల శ్రీనివాస్ రెడ్డిలు అన్నారు. మండల కేంద్రంలోని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 18న ఖమ్మం జిల్లాలో జరగ బోయే భారీ బహిరంగ సభకు మండలంలోని వివిధ గ్రామాలలోని జనాభాను సుమారు పదివేల మందికి బయలుదేరి విజయవంతం చేయాలని కోరారు. టిఆర్ఎస్ పార్టీ ఇటీవల బిఆర్ఎస్ పార్టీగా మారిన మొదటిసారిగా ఖమ్మం జిల్లాలో భారీ బహిరంగ సభ నిర్వహించబడుతుందని,కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినంకనే పేద బడుగు బలహీన వర్గాలు సకలజనులు పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతున్నారన్నారు. దేశంలో ఉన్నటు వంటి రాష్ట్రాలను అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచేందుకు కేసిఆర్ కృషి చేస్తున్నాడన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బీరవెల్లి యాదగిరి రెడ్డి, ఎంపీటీసీ వెర్నాకుల వాణి శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ కాసం వెంకటేశ్వర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ గూండావెంకన్న, మండలకోఆప్షన్ సభ్యుడు మహమ్మద్ రహిమాన్, నాయకులు ఆకుల జగ్గయ్య, బిక్కు నాయక్, పొనుగోటి రామారావు పాల్గొన్నారు.

ప్రకృతి పానీయం 'నీరా'కు వేదామృతం అనే పేరు పెడితే వేదాలను కించపరిచినట్లు ఎలా అవుతుంది ?

కల్లుగీత కార్మిక సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు పులి నర్సయ్య గౌడ్

నవతెలంగాణ-తాడ్వాయి



ప్రకతి పాణ్యం నీరాకు వేదామృతం అనే పేరు పెడితే వేదాలను కించపరిచినట్లు ఎలా అవుతుందని కల్లుగీత కార్మిక సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు పులి చిన్న నరసయ్య గౌడ్ అన్నారు. శనివారం మండలంలోని కాటాపూర్ తాటివనంలో ఎల్లమ్మ గుడి వద్ద గీతా కార్మికుల అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. సందర్భంగా పులి నరసయ్య గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం హైదరాబాదులో నీరాకల్లు ప్రాజెక్టులో భాగంగా నీరాకల్లు హబుకు వేదామృతం అనే పేరు పెట్టడం జరిగిందన్నారు. దీనిపై పలు బ్రాహ్మణ సంఘాలు అభ్యంతరం వ్యక్తం చేస్తూ వేదాలను కించపరిచినట్లుగా ప్రచారం చేస్తున్నారని, దీనివల్ల బ్రాహ్మణులకు జరిగిన, జరుగుతున్న నష్టం ఏమిటో చెప్పాలని డిమాండ్ చేశారు. చిన్న కాలంలో వేదాలను తాటి కమ్మల మీదనే తాటిపత్ర గ్రంథం రాసినట్లు చరిత్రలు మనకు చెబుతున్నాయని, అలాంటి ప్రకృతి సిద్ధమైన తాటి చెట్టు నుండి వచ్చే నీరాకు వేదామృతం అని పేరు పెడితే తప్పేంటి అని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో లిక్కర్ షాపులన్నీ దేవుళ్ళ పేరుతో వినాయక వైన్స్, గట్టమ్మ వైన్స్, లక్ష్మీనరసింహస్వామి వైన్స్, వేములవాడ రాజన్న వైన్స్, సమ్మక్క సారక్క వైన్స్ ఇలా అన్ని రకాల దేవుళ్ళ పేర్లతో వైన్ షాపులు ఉన్నాయని వాటికి లేని అభ్యంతరాలు, స్వచ్ఛమైన నీరాకు ఎందుకని ఆయన అన్నారు. ఇలాంటి అర్థం పర్థం లేని ఆరోపణలు సరైనవి కావని, ఇలాంటి తలతిక్క మాటలు మాట్లాడితే గీత కార్మికుల ఆగ్రహానికి గురికాక తప్పదని పులి నర్సయ్య గౌడ్ అన్నారు. గోపా జిల్లా అధ్యక్షులు తడక ప్రభాకర్ గౌడ్, తెలంగాణ కళ్ళు గీత కార్మిక సంఘం ములుగు జిల్లా ఉపాధ్యక్షులు తమల సమ్మయ్య గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు పాలకుర్తి రవీందర్ గౌడ్‌లు మాట్లాడుతూ 'నీరా'కు వేదామృతం అనే పేరు సమంజసమే అని అన్నారు. నీరా, కానీ కల్లులో ఎన్నో రకాల ఔషధ గుణాలు ఉన్నాయని శాస్త్రవేత్తలు, వైద్య బృందాలు చెప్తున్నారని తెలిపారు. 'అమ్మతల్లి' వారిని, ప్రతి శుభ కార్యాలకు ముందు కల్లునే ఆరబోసే వారిని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్తాదరు గడ్డం శ్రీధర్, మాజీ ముస్తాదరు గండు సదయ్య, స్పీకర్ పాలకుర్తి బాబు, గీతా కార్మిక నాయకులు రంగు లాలయ్య, గడ్డం శంకరయ్య, పాలకుర్తి ఉపేందర్, దుర్గ స్వామి, సురేష్, గణేష్ పాల్గొన్నారు.

గెలుపు పొందిన వారికి ప్రైజ్ మనీ అందజేత

నవతెలంగాణ-లింగాలఘనపురం



మండలంలోని నేలపోగుల గ్రామ క్రీడా ప్రాంగణంలో గ్రామ సర్పంచ్ దూసరి గణపతి ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలు నిర్వహించడం జరిగింది. భాగంగా 7 టీంలు పోటీ పడడం జరిగింది. శనివారం ఈ పోటీలో ఫైనల్ గెలిచిన వారికి ప్రైజ్ మనీగా మొదటి బహుమతి 2,016 రూపాయలు, ద్వితీయ బహుమతిగా 1,016 రూపాయలు సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షుడు గణపతి అందజేశారు. దీనిలో భాగంగా విన్నర్ టీమైన నోముల సతీష్ అండ్ టీంకు 2,016 రూపాయలు మొదటి బహుమతిగా, ద్వితీయ బహుమతిగా మైల మధు అండ్ టీంకు వేయి రూపాయలు గ్రామ సర్పంచ్ దూసరి గణపతి అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువత ప్రభాకర్, హరికృష్ణ, కే.యాదగిరి కార్యకర్తలు పాల్గొన్నారు.

అత్త కోడలు పంచాయతీ... తల్లి పై దాడి

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ మండలం వేంనూరు గ్రామంలో ఆత్తకోడళ్ళ మధ్య ఘర్షణ శనివారం జరిగింది. కోడలు నందిని వండిన టమాటా కూర బాగలేదని అత్త బుజ్జి మందలించింది. దీంతో కోడలు నందిని ఈ విషయాన్ని తన భర్త మహేందర్‌కు తెలిపింది. దీంతో ఆగ్రహించిన మహేందర్ నాభార్యను అట్ల అంటావా అంటూ.. కోపంతో తల్లిపై సుత్తితో దాడి చేశాడు. బాధితురాలు బుజ్జి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అనునిత్యం జనపక్షం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

వరంగల్, హనుమకొండ
జయశంకర్ భూపాలపల్లి
6
ఆదివారం 15 జనవరి 2023

శివసత్తుల పూనకాలతో పులకించిన ఐనవోలు

మల్లన్నను దర్శించుకున్న ప్రజాప్రతినిధులు



నవతెలంగాణ-ఐనవోలు

భక్తుల కోర్కెలు తీర్చే ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి జాతర భక్తులతో కిటకిటలాడింది. భోగి పర్వాదినాన మల్లన్న నామ స్మరణతో మార్మోగింది. ఒక పక్క బలిజ మేడలమ్మా, మరో పక్కన గొల్ల కేతమ్మ, ఓ చేతిలో ఖడ్గం మరో చేతిలో త్రిశూలంతో ఖండేల్‌రాయుడుగా భక్తులకు దర్శనమిచ్చారు. సంక్రాంతితో మొదలైన ఐనవోలు మల్లన్న జాతర ఉగాది వరకు మూడు నెలలు అంగరంగ వైభవంగా జరగనుంది. కురుమ,యాదవ గొల్లలు మరికొన్ని కులాలు వారు తమ కులదైవంగా భావిస్తుంటారు.

మల్లన్నను దర్శించుకున్న ప్రజాప్రతినిధులు...



ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామిని శనివారం మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎంపీ పసునూరి దయాకర్, జెడ్పీ చైర్మన్ సుధీర్‌కుమార్, గ్రేటర్ వరంగల్ మేయర్ గుండుసుధారాణి, స్థానిక ఎమ్మెల్యే అరూరి రమేష్, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే తాడికొండ రాజయ్య, వరంగల్ తూర్పు శాసన సభ్యులు నన్నపునేని నరేందర్, కూడా మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డిలు కుటుంబ సభ్యులతో దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారికి ఆలయ పూజారులు పూర్ణకుంభంతో స్వాగతంపలికి స్వామి వారి ఆశీర్వచనాలు, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

భోగాల భోగి పండుగ



భోగి పండుగ అనునది తెలుగు వాళ్ళు జరుపుకునే ఒక ముఖ్యమైన పండుగ. మూడు రోజుల సంక్రాంతి పండుగలో మొదటిరోజును భోగి అంటారు. ప్రతి సంవత్సరం సంక్రాంతి ముందు రోజు వచ్చే భోగి పండుగనాడు తెల్లవారక ముందే లేచి భోగి మంటలు వేసి చలికాచుకుంటారు.దక్షిణాయానానికి ఆఖరి రోజు భోగి దక్షిణాయానంలో తాము ఎదుర్కొన్న కష్టాలు, బాధలను భోగి మంటల రూపంలో అగ్ని దేవుడికి సమర్పించి రాబోయే ఉత్తరాయణంలో సుఖ సంతోషాలను ప్రసాదించమంటూ ప్రజలు ప్రార్థిస్తారు. భోగిమంటలు మన ఇంటి పీడను తొలగిస్తే ఇలా చేసే స్నానం మనలోని పీడను, దరిద్రాన్ని తొలగిస్తుందని పెద్దల నమ్మకం. ఈ భోగి పండుగ రోజు పిల్లలపై భోగి (రేగి)పళ్లు పోసి ఆశీర్వదిస్తారు. అంతేకాదు రోజు వేసే ముగ్గులకన్నా భోగి రోజు మరింత అందంగా రంగు రం గుల రంగవల్లికలు వేస్తారు. భోగి రోజున పిల్లలు చాలా ఆనందంగా గాలిపటాలు ఎగురవేస్తారు. వేరువేరు ప్రాంతాలకు వెళ్లిన వారందరూ తమ సొంత ఊర్లకు చేరుకొని ఈ సంక్రాంతి పండుగ రోజుల్లో పల్లెల్లో సందడి సందడిగా ఉంటుంది.

భోగి మంటలు సంబరాల్లో ఎర్రబెల్లి



నవతెలంగాణ-పర్వతగిరి

భోగి పండుగ పురస్కరించుకొని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పర్వతగిరి మండల కేంద్రం లోని మంత్రి నివాసం వద్ద శనివారం భోగిమంటల సంబరాల్లో పాల్గొన్నారు. భోగి మంటలు వెలిగించి గ్రామస్తులతో కలిసి కోలాటం వేశారు.అనంతరం అందరికీ భోగి పండగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలంతా భోగభాగ్యాలతో విలసిల్లాలని ఆకాంక్షించారు. మంత్రి గారి స్వగృహం వద్ద గ్రామస్తులు మంత్రితో ఆనందంగా ఈ భోగి సంబరాల్లో పాల్గొని సంక్రాంతి పాటలకు కోలాటం వేశారు.

క్రీడలతో మానసికోల్లాసం : దొంతి

నవతెలంగాణ-చెన్నారావుపేట



గ్రామీణ క్రీడలు యువతలో సమైక్యత భావాన్ని పెంచుతాయని మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మండల పరిధిలోని ధర్మతండాలో సంక్రాంతి పర్వదినాన్నీ పురస్క రించుకొని ధర్మయూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నీ క్రీడలను దొంతిమాధవరెడ్డి, శనివారం ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసం శరీరక దారుఢ్యం పెంచడానికి దోహదపడ తాయని క్రీడాకారులు అంతర్జాతీయస్థాయిలో రాణించేలా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు పెండం రామ్‌నాథ్, పాల్వాయి శ్రీనివా స్, తోకల శ్రీనివాస్ జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి, మండల అధ్యక్షుడు గోపాల్ నాయక్, ఉపాధ్యక్షుడు నన్నే బోయిన రమేష్, సర్పంచులు సిద్ధన రమేష్, తప్పెట రమేష్, నియోజకవర్గగ ఉపాధ్యక్షుడు రూపిక శ్రావణ్, మండల కిసాన్ సెల్, బీసీ సెల్, మైనార్టీ సెల్ అధ్యక్షులు పాల్గొన్నారు.

రోడ్డు పనులకు ప్రజలు సహకరించండి

నవతెలంగాణ-హసన్‌పర్తి

హసన్ పర్తి బస్టాండ్ నుంచి సుభాష్ విగ్రహం వరకు కార్పొరేషన్ నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు పనులకు స్థానిక ప్రజలు సహకరించాలని హసన్‌పర్తి ఇన్‌స్పెక్టర్ రావులనరేందర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమవారం నుంచి హసన్‌పర్తి బస్టాండు నుంచి సుభాష్ విగ్రహం వరకు సదరు కాంట్రాక్టర్ సీసీ రోడ్డు పనులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజావసరాల కోసం నిర్మిస్తున్న ఈరోడ్డు పనులకుఎటువంటి ఆటంకం కలగకుండా ప్రజలు సహకరించాలన్నారు. సోమవారం నుంచి నెల రోజుల పాటు రోడ్డు పనులు జరిగే కాలనీవాసులు, ఇతర గ్రామాల ప్రజలు తమతమ వాహనదారుల ఇతర మార్గాల ద్వారా రాకపోకలు సాగించి సహకరించాలన్నారు. స్థానిక కాలనీవాసులు తమ తమ వాహనాలను ఇళ్లలో ఉంటే ఇతర ప్రాంతాలలో పార్కింగ్ చేసుకోవాలన్నారు. అన్నివర్గాల ప్రజలు రోడ్డుపనులకు అంతరాయం కలగకుండా కాంట్రాక్టర్‌కు సహకరించాలని కోరారు. ప్రజా ప్రయోజనాల కోసం నిర్మిస్తున్న రోడ్డు పనులకు ఎవరైనా ఆటంకం కలిగిస్తే చర్యలుతప్పవని ఇన్స్‌పెక్టర్ హెచ్చరించారు.

సీపీఎం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు





నవతెలంగాణ-మట్టెవాడ

వరంగల్ జిల్లా రంగశాయిపేట ఏరియా కమిటీ జక్కలొద్ది లక్ష్మీపూర్ (బెస్తం చెరువు) సిపిఎం పార్టీ ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ సీఐటీయూ ప్రజా నాట్య మండలి ఐద్వా ఆవాజ్ కమిటీ కేవీపీస్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా శనివారం ముగ్గుల పోటీలను నిర్వహించారు. వరంగల్ నగరంలో జక్కలొద్ది బెస్తం చెరువు వివిధ ప్రాంతలకు చెందిన మహిళలు ఈ ముగ్గుల పోటీలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి రంగయ్య, రంగశాయిపేట ఏరియాకార్యదర్శి మాలోతుసాగర్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ ఐక్యత కో సం ఆటలు, దేశ ప్రగతి కోసం పాటలు అదే గాక మహిళల పురోగతి ఎదుగుదల కోసం ఈ పోటీలు అన్నారు. మహిళలు అన్నిరంగాలలో ముందుండాలి అని అన్నారు. సామాజిక అభ్యుదయ సంస్కతిక కార్యక్రమలు నిరహించడం చాలా సంతోషకరమన్నారు. ఈ పోటీలు మహిళలకు ఎంతో స్ఫూర్తిదాయాకమన్నారు. కుల,మతవర్గాలకు అంతీతంగా పోటీలను నిర్వహిస్తు మరోవైపు సదస్సులు సమావేశాలు నిర్వహించి మ హిళలు హక్కుల కోసం మహిళలందరు ముం దుండాలన్నారు. ఇలాంటి పండుగలు ఎన్నో జరుపుకోవాలని అందరి కుటుంబాలలో బోగి సంక్రాంతి కనుమ పండుగ లతో ప్రతి కుటుంబాలు సుఖ సంతోషలతో ఉండాలని కోరుకున్నారు.ఈకార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సాంబమూర్తి ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు చుక్క ప్రశాంత్, సీఐటీయూ ఏరియా కన్వీనర్ గణేపాక ఓదెలు, ఐద్వాఏరియా మహిళా కార్యదర్శి మాలోతు ప్రత్యుష, సోషల్ మీడియా కార్యదర్శి గజ్జ చందు, ప్రజానాట్య మండలి అధ్యక్ష, కార్యదర్శులు దసరాపు అనీల్, దుర్గయ్య, కేవీపీస్ ఏరియా కార్యదర్శి ఉసిల్ల కుమార్, ఆవాజ్ కమిటీ కార్యదర్శిఅజ్జు, సిపిఎం శాఖ కార్యదర్శులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



పేదలకు సీఎం సహాయ నిధి అండ

నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

నవతెలంగాణ-నర్సంపేట

సీఎం సహాయ నిధి పేదలకు అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు.శనివారం క్యాంప్ కార్యాలయంలో ఆరుగురికి రూ.12లక్షల 90 వేలువజేసే సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్‌వోసీలను అందజేశారు. ఈ సందర్భంగా వైద్యం చేయించుకొనేందుకు ఆర్థిక స్తోమత లేని తెల్లరేషన్ కార్డు, ఫుడ్ సెక్యూరిటీ కార్డుల పరిధిలోని పేదలందరికి మెరుగైన వైద్యం అందించడానికి సీఎం కేసీఆర్ సహాయ నిధిని అందజేస్తున్నారని తెలిపారు. నియోజకవర్గ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నర్సంపేట పట్టణానికి చెందిన కే.శిరీష రూ.2.50లక్షలు, దుగ్గొండి మండలం నారాయణ తండాకు చెందిన మాలోతు వరుణ్‌కుమార్‌కు రూ.2.50లక్షలు, దుగ్గొండి మండలం రేకంపల్లి గ్రామానికి చెందిన పింగిలి సరోజన రూ ఒక లక్ష, నెక్కొండ మండలం రక్మీ తండాకు చెందిన భూక్య సునితకు రూ.2.50లక్షలు, నెక్కొండకు చెందిన ఎండీ.రజియాకు రూ. 2.50లక్షలు, నల్లబెల్లి మండలం రాంపూర్‌గ్రామానికి చెందిన జీ.నర్సింహా రావుకు రూ.1.90లక్షలు ఎల్‌వోసీ పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ రాష్ట్ర డైరెక్టర్ రాయిడి రవీందర్ రెడ్డి, నల్లబెల్లి జెడ్పీటీసీ పెద్ది స్వప్న, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణ గౌడ్, గుంటి కిషన్, విడియాల రామారావు, రాంపూర్ గ్రామ సర్పంచ్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.



సరదాల సంబురాల పండుగ సంక్రాంతి



ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సంక్రాంతి శోభ
ఇళ్ల ముంగిట్లో రంగవల్లులు, గొబ్బెమ్మలు
నేడు మకర సంక్రాంతి - రేపు కనుమ పండుగ
పట్టణ నగరాల నుంచి బంధుమిత్రుల రాక
పల్లెల్లో సంక్రాంతి సందడి



నవతెలంగాణ-వరంగల్ డెస్క్

తెలుగు వెలుగులను విరజిమ్మే సంతోషాలు. సరదాలు.. సంబరాల పండుగ సంక్రాంతి రానే వచ్చింది. భోగి పర్వదినంతో ఆరంభమైన ఈ సంక్రాంతి సంబరాలను ఉమ్మడి ఓరుగల్లు జిల్లా ప్రజలు ఆనందోత్సాహాలతో జరుపుకోనున్నారు. ఇళ్ల ముందు రంగవల్లులు, గొబ్బెమ్మలు, హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దుల ఆటలు, బావా మరదళ్ల ఆట పాటలు, కొత్త అల్లుళ్ల రాక, పిండి వంటల ఘుమఘుమలు, చిన్నారుల గాలిపటాల సందడి సంక్రాంతివెంట తీసుకువచ్చింది. సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా సంక్రాంతి పండుగను మూడురోజుల పాటు ఉత్సాహంగా, ఆనందోత్సాహాలతో వేడుకగా నిర్వహించుకునేందుకు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలు సిద్ధమయ్యారు.

కుటుంబ సభ్యులతో కలిసి సంక్రాంతి సంబరాల్లో పాల్గొనేందుకు సుదూర ప్రాంతాల్లోని జిల్లా వాసులు స్వస్థలాలకు చేరుకుంటున్నారు. దీంతో బస్సులు, రైళ్ల కిటకిటలాడుతున్నాయి. పల్లెలకు కొత్తకళ సంతరించుకుంది. పెద్ద పండుగను ఘనంగా నిర్వహించుకునేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. పిండి వంటల ఘుమఘుమలతో పాటు సంక్రాంతి, కనుమలను సంప్రదాయబద్ధంగా జరుపుకునేందుకు పూజాది సామాగ్రి, ఇతర వస్తువులను సిద్ధం చేసుకున్నారు.

సంక్రాంతి ప్రధానంగా మూడు రోజుల పండుగ. మొదటి రోజున భోగి, రెండవ రోజున సంక్రాంతి, మూడవరోజున కనుమ పండుగలుగా జరుపుకుంటారు. భోగిపండుగను ప్రజలు శనివారం సంప్రదా యబద్ధంగా ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. మనలోని చెడును తగులబెట్టి మంచిని పంచుకోవడమే భోగిపండుగ అంతరార్థం. మరుసటి రోజు ఆదివారం సంక్రాంతి పండుగ ఉత్తరాయణం పుణ్యకాలం సూర్యుడు మకరరాశి లోకి ప్రవేశించేరోజు. ఈ రోజున పిత్రుదేవతలకు తర్పణం విడుస్తారు. సంక్రాంతిని రంగవలుఠ్ల పండుగగా అని కూడా పిలుస్తారు. వివిధ రంగులతో వేసే రంగవల్లులు కొత్త సంవత్సరంలో జరగబోయే శుభాలకు నాంది. చివరిదైన కనుమ పండుగ నాడు పశువులకు పూజలు చేస్తారు. రైతు కుటుంబాలు తమ పశువుల కొట్టాలను శుభ్రంచేసి, చక్కగా అలికి ముగ్గులు పెడతారు. పశువులకు చక్కగాస్నానం చేయించి, పసుపు, కుంకుమ పూలదండలతో అలంకరించి పూజించిపొంగలి నైవేద్యం పెడతారు.

మురిపించే ముదితల ముగ్గులు..

సంక్రాంతినెల ప్రారంభమైతే చాలు వీధులన్నీ ముగ్గులతో దర్శనమిస్తాయి. సంక్రాంతిని పురస్కరించుకుని వేసే ముగ్గులు.. ముదితల ప్రావీణ్యాన్ని చాటి చెబుతాయి. వివిధ రంగులు, డిజైన్లు, ఆక్రుతులతో రంగవల్లులు మహిళల కళాత్మకతకు నిదర్శనంగా నిలుస్తాయి. సూర్య రథం ముగ్గు ఆదిత్యుడి గమనాన్ని చాటి చెప్పే వైజ్ఞానిక అంశాలతో ముడిపడి ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. ఉమ్మడి ఓరుగల్లులోని పలుచోట్ల వివిధసంస్థలు మహిళలు, యువతులకు సంక్రాంతి ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నారు.

డూడూ బసవన్నల సందడి..

సంక్రాంతి అనగానే గుర్తొచ్చేది హరిదాసులు, భోగి మంటలు, డూడూ బసవన్నలు. గంగిరెద్దుల ఆటలను చూసి పిల్లల నుంచి పెద్దలు, ముసలి వారు సైతం అబ్బురపడి కాసులు కురిపించాల్సిందే. సంక్రాంతి సమయంలో ఇంటి ముందు గంగిరెద్దు ఆడితే శుభం కలుగుతుందని నమ్మకం. నూతనంగా వివాహమైన దంపతుల వివాహ వస్త్రాలు, బాసికాలు గంగిరెద్దులకు ఇవ్వడం ఆనవాయితీ.

సరదాల సంబరాల పండుగ..

సరదాల సంబరాల పండుగ సంక్రాంతి. తెలుగు వారి పండుగల్లో విశిష్టమైనది. కొత్త ఆశలు ఎన్నో చిగురించే వేళ ఇది. కొత్త సంవత్సరంలోకి అడుగిడిన వెంటనే వచ్చే తొలి పర్వదినం సంక్రాంతి. జీవితానికి ఒక కొత్త కాంతిని ప్రసాదించే పండుగ ఇది. సంక్రాంతి అంటే కొత్త ధాన్యాలు, రంగవల్లులు, భోగి మంటలు, బొమ్మల కొలువులు కళ్లముందు కదలాడుతాయి. అందరికీ ఇది పెద్ద పండుగే.. పంటలు ఇంటికి వస్తాయని రైతులకు పండుగ. అమ్మాయిలకు గొబ్బిళ్ల, బొమ్మల కొలువుల పండుగ. అబ్బాయిలకు భోగి మంటల పండుగ. కొత్త అల్లుళ్లకు కానుకలొచ్చే పండుగ. ఏ ఇంటికైనా జోలె నిండుతుందని యాచకులకూ పండుగే. హరిదాసులు, గంగిరెద్దుల వాళ్లు, పగటి వేషగాళ్లతో ఊరంతా పండుగ సందడే.. ఈ సరదాల సంబరాల సంక్రాంతి పండుగ అందరి జీవితాల్లో వెలుగులు నింపాలి. ఈ సంక్రాంతిని సంప్రదాయక రీతులను అనుసరించి ఘనంగా జరుపుకోవాలి.

నేడు వెలుగును తెచ్చే సంక్రాంతి..

సూర్యుడు మకరరాశిలోకి ప్రవేశించడమే మకర సంక్రాంతి అని అంటారు. అయితే ప్రతీ మాసంలోనూ సూర్యుడు ఒక రాశి నుంచి మరొక రాశిలోకి ప్రవేశించడాన్ని సంక్రమణం అంటారు. సూర్యుడు ఉత్తరార్థ గోళంలో ఉదయించడం ద్వారా మకర సంక్రమణంగా ఏర్పడుతుంది. ప్రతి 29 రోజులకు ఒకసారి సూర్యుడు రాశిని మారతాడు. మకరరాశిలో ప్రవేశించిన సూర్యుడు బలంగా ఉంటాడని... అందుకే ఉత్తరాయణ పుణ్యకాలానికి అంత ప్రాధాన్యం ఏర్పడిందని శాస్త్రాలు చెబుతున్నాయి.

ఈ రోజున ఉదయమే తమ ఇష్ట దైవాలకు పూజలు నిర్వహించి వేడుకలను జరుపుకుంటారు. సంక్రాంతి నాడు సాధ్యమైనంత వరకు మాంసాహారాలతో వంటకాలు తయారు చేసుకుంటారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటా కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కోలాహలాంగా ఉంటుంది. కొన్ని ప్రాంతాల్లో వివిధ అంశాల్లో క్రీడా పోటీలను నిర్వహించి వేడుకలు జరుపుకుంటారు.

ఘనంగా గోదాదేవి రంగానాథుల కళ్యాణ మహోత్సవం



నవతెలంగాణ-భూపాలపల్లి

ధనుర్మాస, సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం జిల్లా కేంద్రంలోని సుభాష్ కాలనీ రామాలయంలో గోదాదేవి రంగనాథుల కల్యాణ మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్రజ్యోతి ముఖ్యఅతిథిగా పాల్గొని దేవత మూర్తులకు పూజలు నిర్వహించారు. ధనుర్మాసం సందర్భంగా సుభాష్‌కాలనీలో నిర్వహిస్తున్న శ్రీ గోదాదేవి రంగనాథుల కల్యాణం వేడుకకు భూపాలపల్లి క్యాంప్ కార్యాలయం నుంచి ఎమ్మెల్యే గండ్ర దంపతులు గోదాదేవి రంగానాథుల దేవత మూర్తులతో రామాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కళ్యాణ మహోత్సవ మండపానికి కుటుంబ సభ్యులతో హాజరై వేడుకలను ప్రారంభించారు.చక్కగా అలంకరించిన కళ్యాణ మండపంలో ప్రజల సమక్షంలో వేద పండితుల మంత్రోచ్ఛరణ, మేళా తాళాల నడుమ అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు నియోజకవర్గ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

శాయంపేట : మండల కేంద్రంలోని శ్రీ శివ మార్కండేయ వెంకటేశ్వర స్వామి ఆలయ సముదాయాలలో శనివారం గోదాదేవి రంగనాయకుల కళ్యాణ మహోత్సవాన్ని శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు మార్త రాజకుమార్, పురోహితులు తాటి రమేష్, చిందం కరుణాకర్‌లు వేదమంత్రోచ్చారుల నడుమ కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ వేడుకల్లో మాజీ స్పీకర్ ఓఎస్డి , రిటైర్డ్ కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ గడ్డం భాస్కర్ ప్రభుత్వ హైకోర్టు న్యాయవాది (పోలీస్‌శాఖ) మామిడి రూపేందర్, సీఐ శ్రీనివాస్ రావు, ఎస్సై ఇమ్మడి వీరభద్రరావు, స్థానిక సర్పంచ్ కందగట్ల రవి, ఆలయ కమిటీ చైర్మన్ బాసాని సూర్య ప్రకాష్, తెలంగాణ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా జిల్లా కన్వీనర్ వంగరి సాంబయ్య, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

గణపురం : శ్రీ పట్టాభి రామస్వామి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా శనివారం గోదా, రంగనాథ స్వాముల కళ్యాణ మహోత్సవం నేత్రపర్వంగా కొనసాగింది. కళ్యాణ ఉత్సవానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరుకాగా కళ్యాణ క్రతువు ను వేదపండితులు శ్రీమాన్ గోవర్ధన దుర్వాస చార్యులు. శ్రీనివాసచార్యులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవంలో గణపురం ఎస్ఐ మ్యాక అభినవ్, ఆలయ కమిటీ చైర్మన్ జంగిలి శ్రీనివాసరావులు పాల్గొన్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఎస్సై అభినవ్ ను ఘనంగా సన్మానించారు.

మహాదేవపూర్ : మండలంలోని ఎల్కేశ్వరంలో శ్రీ సీతారామ చంద్రస్వామి దేవాలయ ప్రాగణంలో గోదారంగనాథుల కళ్యాణ మహోత్సవాన్ని స్వామి ప్రియశిష్యులు మైత్రేయినిచార్యులు, రామాచార్యులు, ప్రహ్లాదాచార్యుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగ కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. వివిధ గ్రామాలనుండి అధిక సంఖ్యలో భక్తులు కళ్యాణాన్ని తిలకించారు అందరికీ తీర్థప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి మల్లక్క, ఎంపీటీసీ పద్మ ఓదేలు, ఎంపీపీ రాణిబాయి, జెడ్పీటీసీ గుడాల అరుణ, సింగిల్ విండో చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి, వికాస తరంగిణిశాఖ అధ్యక్షుడు చీటి కిషన్‌రావు, ప్రధాన కార్యదర్శి రవీందర్‌రెడ్డి, కోశాధికారి శేఖర్, సభ్యులు వెంకటేశం, కేశవరావు, రాజయ్య, రాజిరెడ్డి, లక్ష్మయ్య, వేంకటేశ్వర శరణగత దీక్షభక్తులు పాల్గొనగా శ్రీ కాళేశ్వరం దేవాలయంలో సీతారామచంద్రస్వామి ఆలయంలో గోదాదేవి రంగనాయకుల కళ్యాణం అత్యంత వైభవం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఈవో మహేష్ సర్పంచ్ వసంతమారెడ్డి, గామ ప్రముఖులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మహాదేవపూర్ మందరగిరి వెంకటేశ్వర స్వామి ఆలయంలోగోదాదేవి రంగనాయకుల కల్యాణం అత్యంత భయంకంగా నిర్వహించారు ఈర్యక్రమంలోచైర్మన్ తో పాటు పాలకవర్గ సభ్యులు ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.







యువజ్యోతి యూత్ క్లబ్ కబడ్డీ పోటీలు



నవతెలంగాణ-నల్లబెల్లి

మండల కేంద్రంలోని యువజ్యోతి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని శనివారం కబడ్డీ పోటీలను యూత్‌క్లబ్ గౌరవ అధ్యక్షుడు ధామ సాంబయ్య నిర్వహించారు. నేడు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కబడ్డీ పోటీలలో ప్రథమ స్థానం మేడపల్లి గ్రామ యువకులు, ద్వితీయ స్థానం రుద్రగూడెం గ్రామ యువకులు కైవసచేసుకున్నారు .ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నానెబోయిన రాజారాం, వైస్ఎంపీపీ గందే శ్రీలత శ్రీనివాస్ గుప్తా, ప్రభుత్వ ఉపాధ్యాయుడు యాకుబ్ రెడ్డి, పి ఈ టి ప్రవీణ్, ఇతర గ్రామాల క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

రహదారిపై ప్రమాదకరంగా మట్టి కుప్పలు



నవతెలంగాణ-నడికూడ

మండలంలోని రామకష్టాపురం గ్రామ శివారులో ప్రధాన రహదారిపై గత కొద్ది రోజులుగా జియో ఫైబర్ నెట్వర్క్ పేరుతో పనులు చేపడుతూ రోడ్డు పక్కన గుంతలు తీస్తూ ప్రధాన రహదారిపై మట్టి కుప్పలు పోయడంతో ప్రయాణికులకు ప్రమాదకరంగా మారాయి. నెట్వర్క్ వారు కనీసం హెచ్చరిక బోర్డులు కూడా ఏర్పాటు చేయడంలేదు రాత్రి సమయంలో ప్రయాణికులకు ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. ప్రమాదాలు జరగక ముందే సంబంధిత అధికారులు స్పందించి రోడ్డుపై మట్టికుప్పలు తొలగించి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

నడకతోనే సంపూర్ణ ఆరోగ్యం

కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్

నవతెలంగాణ-హసన్‌పర్తి

నడకతోనే సంపూర్ణ ఆరోగ్యమని కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ అన్నారు. మండల కేంద్రంలోని పెద్ద చెరువు కట్టపై శనివారం హసన్‌పర్తి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన బోగి మంటలు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఆరోగ్యాన్ని మించిన సంపద ప్రపంచంలో ఏదీ లేదన్నారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలంటే వయస్సుతో సంబందం లేకుండా రోజుకు ఒక గంట చొప్పున నడవాలన్నారు. ప్రతి వాకర్ మరికొంత మంది వాకర్స్‌ను తయారు చేసి ఆరోగ్య డివిజన్‌గా తీర్చిదిద్దాలన్నారు. ప్రతి రోజు ఉదయంనడక ఆరోగ్యానికి ఎంతో మంచిదన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ పాలకవర్గ సభ్యుడు కందుకూరి సంజీవ్, హసన్‌పర్తి వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మారపల్లి రాంచంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆకుతోట రాంచంద్రారెడ్డి, బరుపటి జగదీశ్వర్, ఆరెల్లి వెంకటస్వామి, కోడెల మురళి, మేకల హరిశంకర్, పర్శ సతీష్, సాంబయ్య, వెంకట్‌రెడ్డి, క్రిష్ణమూర్తి, చంద్రమౌళి, ప్రభాకర్, కుమార్, కేదాసి వెంకటేశ్వర్లు, రవిందర్, వాకర్స్ కమిటీ సభ్యులు సీనియర్ సిటిజన్స్, మహిళా వాకర్స్, స్విమ్మర్స్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

ప్రభుత్వ చీఫ్ విప్, వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్



నవతెలంగాణ-హన్మకొండ

ప్రజా ప్రతినిధులు,అధికారులు, సిబ్బంది సమన్వ యంతో పని చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఈనెల 18 నుండి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమా న్ని విజయవంతం చేయాలని ప్రభుత్వ చీఫ్‌విప్, వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్ పిలుపునిచ్చారు. ఆదివారం హనుమకొండ కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో కంటి వెలుగు కార్యక్రమ ఏర్పాట్లను సమీక్షించారు. నియోజకవర్గ పరిధిలోని 7 పట్టణ ఆరోగ్య కేంద్రాల పరిధిలో 16 బృందాలను ఏర్పాటు చేసి 52 ప్రదేశాల్లో ఏర్పాటు చేసిన క్యాంపులలో నిపుణుల బందం పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా కంటిఅద్దాలు, మందులు, సలహాలు, అవగాహన కలిగించడం జరుగుతుందని, ఆపరేషన్ లేదా ఇంకామంచి వైద్యము, చికిత్స అవసరమైన వారిని గుర్తించి జాబితా రూపొందించడం జరుగుతుందన్నారు. క్షేత్రస్థాయిలో పరీక్షా కేంద్రాలలో అవసరమైన ఏర్పాట్లు, విద్యుత్తు, మంచినీటి సౌకర్యాలను మునిసిపల్, ఆరోగ్య, రెవెన్యూ సిబ్బంది కల్పించి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని స్థానిక కార్పొరేటర్లు చొరవ తీసుకొని దగ్గరుండి సమన్వయం చేయాలన్నారు.వాలంటీర్లను సమకూర్చాల్సిన అవసరం ఉందన్నారు.

అంతకుముందు హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి.సాంబశివరావు మాట్లాడుతూ ఇప్పటివరకు చేసిన ఏర్పాట్లను, టీంల వివరాలు, తీసుకున్న చర్యలను వివరించారు. గౌరవ జిల్లా కలెక్టర్ గారి సూచనలతో ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

ఈ సందర్భంగా గౌరవ ప్రభుత్వ చీఫ్ విప్ ఆశాలు, ఏఎన్ఎంలు, డాక్టర్లు, ప్రజా ప్రతినిధుల సమస్యలను, సలహాలను తెలుసుకున్నారు. ఈ సమీక్ష సన్నాహక సమావేశంలో హనుమకొండ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి.సాంబశివరావు, వరంగల్ పశ్చిమ పరిధిలోని కార్పొరేటర్లు వేముల శ్రీనివాస్, ఎం.రాజు, రంజిత్‌రావు, మానస, చెన్నం మధు, ఆర్.శ్రీనివాస్, నర్సింగరావు, లోహిత, రావుల కోమల, లక్ష్మి కుమారి, అడిషనల్ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మదన్మోహన్, డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ యాకూబ్ పాషా, క్వాలిటీ కంట్రోల్ అధికారి డాక్టర్ చుక్కయ్య, మునిసిపల్ హెల్త్ ఆఫీసర్లు డాక్టర్ జ్ఞానేశ్వర్, డాక్టర్ రాజేష్, డిప్యూటీ కమిషనర్ జొన, రవీందర్ యాదవ్ జిల్లా మాస్ మీడియా అధికారి అశోక్ రెడ్డి, వైద్యాధికారులు, డిపిఓ శ్రీనివాస్, డిప్యూటీ డెమో ప్రసాద్, రవీందర్ రెడ్డి, డిడిఎం ప్రవీణ్ , సానిటరీ ఇన్స్పెక్టర్లు, మెప్మా, ఎలక్ట్రిసిటీ అధికారులు, వైద్య ఆరోగ్యశాఖ సూపర్ వైజర్ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశాలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియజేయాలి : కాంగ్రెస్



నవతెలంగాణ-ఆత్మకూర్(గీసుగొండ)

ఎనిమిదేళ్లలో నెరవేర్చని హామీలైన డబుల్ బెడ్రూమ్ ఇండ్లు, రైతు రుణమాఫీ, దళితబంధు, నిరుద్యోగ భతి హామీలను తుంగలో తొక్కి రాష్ట్రంలో నియంత పాలన కొనసాగిస్తున్న బిఆర్ఎస్ వైఫల్యాలను గ్రామ గ్రామాన ప్రతి ఇంటికి తీసుకెళ్లి ప్రజలకు తెలియజేయాలని కాంగ్రెస్ పార్టీ గీసుగొండ మండల అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాస్ అన్నారు. టీపీసీసీ ఆదేశాల మేరకు పరకాల ఇంచార్జి ఇనుగాల వెంకట్రాం రెడ్డి సూచనతో శనివారం మండలంలోని పలు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ కమిటీలు వేశారు. అనంతరం కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ పరకాల నియోజకవర్గంలో కేవలం ఎమ్మెల్యే కాంట్రాక్టుల కోసమే రోడ్లు వేశారు తప్ప అభివద్ధిలో విఫలమయ్యారని అన్నారు. బినామీ పేర్లతో కోట్లాది రూపాయల పనులు నాకిరకంగా పనిచేసి అధికారులను భయబ్రాంతులకు గురిచేసి భారీగా బిల్లులు తీసుకున్న ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పతనం మొదలైంద`న్నారు. అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వ భూములు పంచకుండా భూకబ్జాలకు అధికార పార్టీ నేతలే పాల్పడుతున్న విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారని మండిపడ్డారు. రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని కార్యకర్తలు ప్రభుత్వ వైఫల్యాలపై ధైర్యంగా పోరాడాలని సూచించారు.

ఎలుకుర్తి గ్రామఅధ్యక్షులుగా నల్ల సురేష్, ప్రధాన కార్యదర్శులు దేవులపల్లి అశోక్, తిప్పారపు రాజు, విశ్వనాధపురం అధ్యక్షులు బద్దునాయక్, కార్యదర్శులు కొర్ర నరసింహ, శ్రీనివాస్, నందనాయక్ తండ అధ్యక్షులు బాదావత్ ఈరు, చంద్రయ్యపల్లి అధ్యక్షులు నాగారం రవి అలాగే పలు గ్రామాల కమిటీలను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భీమగాని సౌజన్య,జిల్లా నాయకులు చాడ కొమురా రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు ఆకుల రుద్ర ప్రసాద్ ఒగ్గే సాంబయ్య, రవి, తదితరులు పాల్గొన్నారు.

అవసరార్థులకు అండగా లయన్స్‌క్లబ్

నవతెలంగాణ-కాజీపేట

పేద ప్రజలకు సేవలు అందించాలని లక్ష్యం తో అన్ని రంగాలలో లయన్స్ అండగా ఉంటుందని లయన్స్ మల్టీపుల్ కౌన్సిల్ చైర్మన్ విద్యాసాగర్ రెడ్డి అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా 2021-22 సంవత్సరాలలో లయన్స్ చేసిన సేవా కార్యక్రమం లకు గాను అచీవ్ ప్రతిభా పురస్కారాల అందజేత కార్యక్రమన్ని శనివారం నిర్వహించగా ముఖ్యఅతిథి మల్టీపుల్ కౌన్సిల్ చైర్మన్ యం విద్యాసాగర్‌రెడ్డి హాజరై అవార్డులు ప్రధానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ వ్యాప్తంగా 75 క్లబ్ ల ద్వారా లయన్స్ సేవా కార్యక్రమంలు అందిచడం అభినందనీయమన్నారు. లయన్స్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ద్వారా అందించిన వీల్స్ ఆన్ మీల్స్ కార్యక్రమం ద్వారా అన్నదాన కార్యక్రమంలు అవసరార్థులకు అందించడముతో పాటు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 10లక్షల విలువగల నిత్యావసర సంకులు అందించడం సంతోషకరం అన్నారు.

లయన్స్ జిల్లా గవర్నర్ ముచ్చ రాజి రెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరం జిల్లా వ్యాప్తముగా 15 బాడీ ఫ్రీజర్లు, 35 ప్రభుత్వ పాఠశాలలకు కలర్ టీవీలు అందించడం తో పాటు 75 క్లబ్ ల ద్వారా డియబేటిక్ స్క్రీనింగ్, విజాన్ స్క్రీనింగ్ ,చైల్డ్ హుడ్ క్యాన్సర్ స్క్రీనింగ్,వాతావరణం సమతుల్యత కోసం పదివేల మొక్కలు నాటడం జరిగిందన్నారు.

ఈ సందర్భముగా పూర్వ జిల్లా గవర్నర్, ప్రముఖ కవి పొట్లపల్లి శ్రీనివాసరావుకు జీవన సాఫల్య పురస్కారాన్ని అందజేశారు.

లయన్ ఆఫ్ ది డిస్ట్రిక్ట్ గా రాంగోపాల్ రెడ్డి.

గత సంవత్సరం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన సేవలకు గాను 2021-22 లయన్స్ గవర్నర్ ముచ్చ రాజిరెడ్డి అవార్డులను అందజేశారు.జిల్లా ఉత్తమ లయన్ గా కటంగూరు రాంగోపాల్ రెడ్డి, స్టార్ లయన్స్ గా చంద్రగిరి ప్రసాద్, హరికిషన్ రెడ్డి, ఉత్తమ అధ్యక్షులు గా హన్మకొండ క్లబ్ సుభాష్, జనగామ జైన రమేష్, వెంకట రమా రావు, ఉత్తమ కార్యదర్శులుగా నిర్మల, దుస్సా శివ శంకర్, మోహన్ రెడ్డి, ఉత్తమ కోశాధికారలుగా రమణయ్య, ఇంద్రనీల్ రెడ్డి, అమంచి రాధిక అవార్డులు అందుకున్నారు.

ఈ కార్యక్రమంలో కౌన్సిల్ ఉపాధ్యక్షులు కోటేశ్వర్ రావు, పూర్వ కౌన్సిల్ చైర్మన్ వంగాల గోపాల్ రెడ్డి, ఉపజిల్లా గవర్నర్ కుందూరు వెంకట్ రెడ్డి, పూర్వ జిల్లా గవర్నర్లు పోకల చందర్, కెసి జాన్ బన్నీ, డా సుధాకర్ రెడ్డి, సభ్యులు లింగమూర్తి, కష్టా రెడ్డి, రాజి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



నవతెలంగాణ-నడికూడ

మండలంలోని నర్సక్కపల్లి గ్రామంలో గ్రామ ఎంపీటీసీ బుర్ర దీప -దేవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండగ శుభ సందర్భంగా గ్రామంలో మన సంస్కతి సాంప్రదాయాలలో భాగంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామమహిళలు ఉత్సాహంగా పాల్గొని రకరకాల ముగ్గులను రంగులతో అలంకరించారు. ఈ రంగవల్లులలో ముగ్గురు విజేతలకు ఎంపీటీసీ దీప -దేవేందర్ చేతులమీదుగా మొదటి బహుమతి మడ్లపల్లి అంజన, రొండవ బహుమతిలక్ష్మి, మూడవ బహుమతి భోగం మహేశ్వరి లకు అందజేశారు. ఈ రంగువల్లుల పోటీలో పాల్గొన్న మహిళలకు ప్రతిఒక్కరికి బాక్సలను చేశారు. సంక్రాంతి సందర్భగా ఎంపీటీసీ బుర్ర దీప-దేవేందర్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ రాయిడి జీవన్ రెడ్డి గాలిపటాన్ని ఎగరవేసి బోగి, సంక్రాంతి పండగలనుప్రజలు సంతోషంగా జరుపుకోవాలని కోరుకుంటూ మండల గ్రామా ప్రజలకు శుభాకంక్షాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్, నర్సక్కపల్లి గ్రామకమిటీ అధ్యక్షులు జుంకజువ్వ కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి రాజు, డాక్టర్ శంకర్, తిరుపతి రెడ్డి సాంబరెడ్డి, విజేందర్, ప్రశాంత్, సురేంధేర్, సీనియర్ నాయకులు ఆవుల రవీందర్, సుమన్, ఉమ్మడి వరంగల్ జిల్లా రేవంత్ మిత్ర మండలిఅధ్యక్షులు చందుపట్ల రాజిరెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు రాంప్రసాద్, మచ్చ సుమన్, ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా భోగి సంబరాలు



నవతెలంగాణ-పరకాల

భోగి పండుగను పురస్కరించుకొని ఆడపడుచులు వేకువజామునే ఇల్లు అలంకరణలో భాగంగా భోగి పండుగలో భాగంగా భోగి పండుగ సంబరాలను ప్రజలు ఎలా జరుపుకుంటారు అనే రీతిన ఈ రంగవల్లిక ముగ్గు వేయడంతో పుర ప్రముఖులు, పట్టణవాసులు సంతోషాన్ని వ్యక్తపరిచినట్లు రంగవల్లిక వేసిన ఎల్లంకి శోభ తెలిపారు. దీంతో పరకాలకు వచ్చిపోయే ప్రజలు ముగ్గు సాంప్రదాయంగా భోగి, సంక్రాంతి పండుగలను కనువిందు చేసేలా చాలా బాగుందని అభినందనలు వ్యక్తం చేశారు.

నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-మట్టెవాడ



హన్మకొండ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో డాక్టర్ బి.సాంబశివరావు డిఎంఅండ్‌హెచ్ఓ చేతుల మీదుగా ఎన్‌హెచ్ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ 2023 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ యూనియన్ నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌హెచ్ఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామరాజేష్ ఖన్నా, హన్మకొండ జిల్లా డిప్యూటీ డిఎంఅండ్ హెచ్ఓ యాకుబ్ పాషా, అసోసియేషన్ రాష్ట్ర నాయకులు రవీందర్‌రెడ్డి, ఎన్‌హెచ్ఎం ఉద్యోగుల హన్మకొండ జిల్లా అధ్యక్షుడు బత్తుల విష్ణుమూర్తి, ముఖ్య సలహాదారుడు పరికిపండ్ల ఏకాంతం, అసోసియేట్ ప్రెసిడెంట్ ఆకుల కుమార్, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ డీ.శ్రీనివాస్ పాల్గొన్నారు.